


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 227 | కర్నూలు | మంగళవారం సెప్టెంబర్ 15 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# యూరియా వాడకం తగ్గించండి

### క్యాన్సర్‌కు అదే ప్రధాన కారణం
### యూరియా తగ్గిస్తే 800 నగదు ప్రోత్సాహకం
### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ప్రకటన




అమరావతి,సెప్టెంబర్15(శ్రీచక్ర) : ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు.

# వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు


### సాంకేతికతను ప్రజలకు చేరువచేశాం
### ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు
### సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం
### కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,సెప్టెంబర్15 (శ్రీచక్ర) వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వరా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించుకోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి.ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు.



# దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం

పూర్ణియా(శ్రీచక్ర) : దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ), కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారంనాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్ల అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.'ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి' అని మోదీ విరు చుకుపడ్డారు.సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు.



# సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

### వారితో కుటుంబమే కాదు..సమాజపురోగతీ సాధ్యం
### మహిళా సాధికారిత సదస్సులో గవర్నర్ నజీర్

తిరుపతి,సెప్టెంబర్15 (శ్రీచక్ర) : మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు.తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లుఅ అని అన్నారు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు- కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది.



# ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు.. పోస్టింగ్‌లు

అమరావతి:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగు రోజులుగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇవాళ మరి కొంతమంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏలూరు జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న పి. దాత్రి రెడ్డిని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓగా బదిలీ చేశారు.

కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న గీతాంజలి శర్మను ఏపీ ఫైబర్‌నెట్ ఎండీగా నియమించారు.

పాడేరు సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న శౌర్యమాన్ పటేల్‌ను మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ఎండీగా బదిలీ చేశారు.




# మహిళలంతా కలసికట్టుగా నడవాలి

### అప్పుడే మహిళా సాధికారత సాధ్యం
### మహిళా సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

తిరుపతి,సెప్టెంబర్15 (శ్రీచక్ర) మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వారు ముందున్న వ్యవహారాల్లో అభివృద్ధి సాగుతోందన్నారు. వారు చొరవ తీసుకుంటే ఏ పనైనా పూర్తి చేయగలని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు కొత్త దిశను చూపిస్తాయన్నారు.మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటు-న్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు



# బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

### చట్టబద్దత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం
### కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక



న్యూఢిల్లీ,సెప్టెంబరు15 (శ్రీచక్ర) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

శ్రీచక్ర



# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్నప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు.లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడంతో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

## ఒక్క బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తోనే ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం,



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 15(శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీవీ కుటుంబం అని, ప్రజల ఎవరడిగినా అడిగిన చెబుతారని, ఎమ్మిగనూరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక వారి పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అపద్దాలకు కేరాఫ్ గా నిలుస్తున్నారని తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాచాని మహేష్, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కల్లీముల్లా, దామా నరసింహులు, హెచ్.డి.సి మెంబర్ అంబేద్కర్, నాయకులు మల్లెల అల్ ఫ్రెడ్ రాజు, నరసప్ప, విజయలక్ష్మిలు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చుట్టపు చూపులుగా బుట్టా రేణుక నెలకు ఒకసారి ఎమ్మిగనూరుకు వచ్చి మీడియా ముందు కనబడుతున్నారని విమర్శించారు. 2014-2019 మధ్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి కల ఎమ్మిగనూరులో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలన్నదే ఆయన కలను నిజం చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎమ్మిగనూరుకు వంద పడకల ఆసుపత్రి శిలాఫలకాలకు ఆవిష్కరణ చేసి భూమి పూజ చేశారన్నా విషయాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు మరిచిపోయి మాట్లాడుతున్నారని తెలిపారు. జగనన్న ప్రాణవాయువు కింద 25 లక్షలతో ఆక్సిజన్ మిషన్ ఏర్పాటు చేసిన వారం రోజులకే వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనుల్లో భాగంగా దానికి సంబంధించిన ఐరన్ లోడ్ తో వస్తున్నటువంటి లారీకి ఆక్సిజన్ ప్లాంట్ నుంచి వార్డులకు ఆక్సిజన్ సప్లై చేసే పైపులు తగులుకొని ఆరోజే డ్యామేజ్ అయిన సంగతి మరిచిపోయారని గుర్తు చేశారు.మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన తప్పిదాన్ని మళ్లీ మీరే గుర్తు చేసుకుంటున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సలహాలు ఇచ్చే వాళ్ళు ఎవరు లేరని తెలిపారు. మీరు కేవలం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద అసూయతో మాట్లాడుతున్న మాట అని అన్నారు.ఇది ప్రచార ఆర్భాటాలకే బుట్టా ఫౌండేషన్ అభివృద్ధికి కాదు. ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి ముందుంటున్నాను అని చెప్పుకునే మాజీ ఎంపీ బుట్టా రేణుక గారు ఎంపీ గా ఉంటూ నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకొని నాగలదిన్నె గ్రామంలో 3 సార్లు పల్లె నిద్ర చేయడం జరిగి నాగలదిన్నె గ్రామాన్ని ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలని తెలిపారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.రాష్ట్రంలో 16,347 డీఎస్సీ పోస్టులను విడుదల చేసి ఉద్యోగాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.ఈ విషయాన్ని మరిచిపోయి వైయస్సార్ సిపి నాయకులు డిఎస్సి కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు భోజన వసతులు కల్పించి ప్రచారం చేసుకుంటున్నారన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నీటి సమస్యను తీర్చడానికి ప్రతి గ్రామంలో వాటర్ గ్రిడ్, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కే కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.మాజీ కౌన్సిలర్ మధుబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని లేదంటే నీకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరించారు.

## శక్తి సదన్ మరియు దిశ ఒన్ స్టాప్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 15 (శ్రీ చక్ర): కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దిశ ఒన్ స్టాప్ కేంద్రం మరియు మహిళాప్రాంగనాన్ని (శక్తి సదన్) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్లను న్యాయమూర్తి పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అక్కడ వున్న వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్కి ఫోన్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అందరూ అర్హులని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్లో ప్రభుత్వం ద్వారా అందజేసే బాధితుల పరిహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ మరియు మహిళా ప్రాంగణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది:జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య



కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీ చక్ర): గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పౌష్టికాహార మాసోత్సవాల పోస్టర్స్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ్ మా వేడుకలు జిల్లాలోని 1886 అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్ లోని దార్ లో ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఊబకాయాన్ని తగ్గించడం చక్కెర నూనె వినియోగాన్ని పరిష్కరించడం, బాల్య సంరక్షణ మరియు విద్య, ఒక మొక్క పేరు- పర్యావరణ స్థిరత్వం మరియు పోషకాహార తోటలు, శిశువులు చిన్నపిల్లలకు ఆహారం పెట్టే పద్ధతులు, పురుషుల స్ట్రీమింగ్, పోషకాహారం మరియు సంరక్షణలో పాల్గొనడం లాంటి ఈ ఐదు థీమ్స్ లపై అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ తో ఈ కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. చిన్న వయసు నుండే పౌష్టికాహారం ఇవ్వడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. జిల్లాలోని 9 ఐసిడిఎస్ ప్రాజెక్టులలో రకరకాల కార్యక్రమాల ద్వారా అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ తో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు..

## బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తోనే పట్టణముఖ ద్వార రూపు రేఖలు మారనున్నాయని - టీడిపి నాయకులు వెల్లడి,



ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 15 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి అంటే బీవీ కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు.ఎమ్మిగనూరు పట్టణ ముఖద్వారమైన కర్నూలు బైపాస్ రోడ్డు అతి త్వరలోనే రూపురేఖలు మారబోతున్నాయని టీడీపీ నాయకులు బందే నవాజ్ తెలిపారు. ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా కర్నూలు బైపాస్ రోడ్డును అభివృద్ధిని చేసి జాతీయ చిహ్నంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే బీవీ ప్రజారోగ్యం కోసం వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించారని తెలిపారు.అలాగే మూడు పూటలా తాగునీటి కొరకు జిడిపి ద్వారా పైప్ లైన్ పనులు చేస్తున్నారని, చేనేతల కొరకు టెక్స్ టైల్ పార్కును బనవాసి ఫారం వద్ద శంకుస్థాపన చేశారని తెలిపారు. ఆర్డీఎస్ ప్రాజెక్టును పునప్రారంభించడం జరిగిందన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమా లు నియోజకవర్గ ప్రజలకు మరెన్నో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మారిషస్ ప్రధాన మంత్రి నవీన్ చంద్ర రామ్గోళం





తిరుపతి,సెప్టెంబర్15(శ్రీచక్ర):తిరుమల తిరుపతి ఒక్కరోజు పర్యటనలో భాగంగా బ్రహ్మర్షి ఆశ్రమం,తిరుమల శ్రీవారి దర్శనం కొరకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మారిషెస్ దేశ ప్రధాని నవీన్ చంద్ర రామ్గోళంకి రేణిగుంట విమానాశ్రయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎండోమెంట్ కమిషనర్ హరి జవహర్ లాల్,అనంతపురం డి ఐ జి షిమోషి బాజ్పేయి,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ భరత్ కుమార్ రెడ్డి,రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్,మారిషెస్ దేశ ప్రధాని నవీన్ చంద్ర రామ్గోళంకి స్వాగతం పలికన వారిలో వున్నారు

## కుడోలో గోల్డ్ మెడల్ సాధించిన మోడరన్ కాలేజి విద్యార్థిని కీర్తి అమూల్య.



రామచంద్రపురం, సెప్టెంబర్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ నందు ఫస్ట్ ఇయర్ సీఈసీ చదువుతున్న వి. కీర్తి అమూల్య ఈ నెల 14 న వైజాగ్ లో జరిగిన కుడో స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. అనకాపల్లి ఎమ్మెల్యే కొనతల రామకృష్ణ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.ఈ సందర్భంగా సోమవారం మోడరన్ కాలేజీ నందు జరిగిన అభినందన సభలో కీర్తి అమూల్యను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు. ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజ్ స్టాఫ్ అభినందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ కీర్తి అమూల్య భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ టోర్నమెంట్లలో ప్రతిభ చాటి ఉన్నత స్థానాన్ని చేరాలని ఆకాంక్షించారు. అనంతరం కీర్తి అమూల్య మాట్లాడుతూ తమ కుటుంబం హాసన్ బాద గ్రామంలో నివాసం ఉంటామని, తండ్రి ఆనందబాబు ఫీల్డ్ అసిస్టెంట్ కాగా, తల్లి పద్మ గృహిణి అని పేర్కొన్నారు. అక్టోబర్ లో గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మెరుగ్గా రాణించడానికి కృషి చేస్తున్నానని, అలాగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి పేరు తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

## ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్




కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్య తెలిపిన ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోడ కూలి విద్యార్థి మృతి బాధాకరం

### కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దిగ్భ్రాంతి



కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గోడకూలి విద్యార్థి మృతి సంఘటనపై కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీహర్ష దిబ్బంతి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈదుర్ఘటనలో బాలుడు ప్రాణాలు కోల్పోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని ఆయన పేర్కొన్నారు. బాలుడి కుటుంబానికి ప్రగతి సమితి తరఫున సానుభూతి తెలియుజేస్తూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణచర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు. అలాగే, గాయపడ్డ విద్యార్థులకు మెరుగైనవైద్యంఅందించాలనికోరారు.సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసమే 'స్వస్థ నారీ

### సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య




కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం తీసుకొని రావడం జరిగిందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబ నిర్మాణానికి కీలకమన్నారు.. ఈ అభియాన్ ద్వారా మహిళల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, పోషకాహారంపై శ్రద్ధ చూపించడం, కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు..ఆరోగ్య– కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా సాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ అంటే ఆరోగ్యవంతమైన కుటుంబం, అదే బలమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళా, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు

## బద్వేలు కేంద్రం గా వచ్చే శాసనసభ సమావేశాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లా ఏర్పాటుకు తీర్మానం చేయాలి

వీరబ్రహ్మేంద్ర జిల్లా సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానం

బద్వేలు ,బద్వేల్ పట్టణంలోని పెన్షనర్స్ కార్యాలయంలో వీరబ్రహ్మేంద్ర జిల్లా సాధన సమితి సభ్యులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర జిల్లా ఏర్పాటుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మారెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ తాలూకా రాజంపేట జిల్లాలో కలపడం అనేది ఈ ప్రాంత వాసులకు తీరని అన్యాయం జరుగుతుందని కలసపాడు కాశి నాయన నుండి రాజంపేటకు పోవాలంటే దాదాపు 150 కిలోమీటర్లు ఉంటుందని రాజంపేటలో కలపాలిని ఆలోచన మంచి పద్ధతి కాదని అన్నారు, బద్వేలు నియోజకవర్గం దాదాపు 100 సంవత్సరం నుండి కడప జిల్లాలో ఉందని అటువంటిది రాష్ట్ర ప్రభుత్వం 32 జిల్లాలో ఏర్పాటు చేయడంలో రాజంపేట జిల్లాలో బద్వేలు కలపడం అని ఆలోచన విరమించుకోవాలన్నారు

# పెద్దాసుపత్రిలో అరుదైన గుండె కు డబల్ ఆపరేషన్ విజయవంతం

### గుండె, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): మామూలుగా గుండెకు ఆపరేషన్ అంటేనే భయపడతారు.. అలాంటప్పుడు వయసు ఎక్కువగా ఉంటే ఇంకా చాలా భయపడతారు.. అదే అతను ఇంటి పెద్ద అయితే ఇక వారు చాలా భయానికి లోనవుతారు. మూడు రక్తనాళాలు బ్లాక్ అయ్యి గుండెకు బైపాస్ ఆపరేషన్ పెద్ద వయసులో చేయాలంటే కష్టం.. అటువంటి సమయంలో అతనికి మరలా అయోర్టిక్ కవటం కూడా చెడిపోయింది దానిని కూడా మార్చాలి అంటే ఒకే సెట్టింగ్ లో రెండు ఆపరేషన్లు చేయాలి.. ఈ కవాటం కూడా కాల్సిఫికేషన్ ఎక్కువగా జరిగి ఆ కాల్షియం అనేది ఎక్కువగా కవాటం యొక్క గోడలలోకి చొచ్చుకొని పోయింది.. ఇలా ఆ కాల్సిఫికేషన్ తీసేటప్పుడు ఒక్కోసారి హార్ట్ బ్లాక్ వస్తుంది. అప్పుడు మరల పేస్ మేకర్ వేయాల్సి వస్తుంది అది మూడవ ఆపరేషన్ అవుతుంది..ఇదంతా ఎన్టీఆర్ వైద్య సేవలో ఆపరేషన్ ఉచితం గా చేయాలి అంటే అది తలకు మించిన భారం.. ప్రభుత్వ ఆసుపత్రిలో చేసిన కానీ కొంచెం లాస్ ఉంటుంది.. ఇంత హైరిస్క్ ఆపరేషన్ చేయాలి అంటే డాక్టర్లు కూడా తటపటాయించే పరిస్థితి.. మేము కూడా ఈ పేషెంట్ వెళ్ళిపోతే బాగుంటుంది అని అనుకున్నాము.. కానీ బీద పరిస్థితి ఎక్కడికి వెళ్లలేదు.. అలా అని ఆపరేషన్ చేపించుకోకుండా ఉండలేదు. ఇందుకు సంబందించిన వివరాలు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. కర్నూలులోని లక్ష్మీపురం గ్రామంకు చెందిన హుస్సేన్ పీరా అనే 66 ఏళ్ల వయస్సులో ఉన్న వ్యక్తికి ఈ సమస్య వచ్చింది.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూల్ సిటి విఎస్ విభాగం నందు ఈ పేషెంట్ కు వారం కింద సక్సెస్ఫుల్గా ఆపరేషన్ చేయడం జరిగింది.. కాలు నుంచి రక్తనాళాలు తీసి బైపాస్ చేయడమే కాకుండా అయోర్టిక్ కవాటాన్ని కూడా మార్చడం జరిగింది.. ఆపరేషన్ సమయంలో కాల్షియం ఎక్కువగా గోడల లోకి పోవడం వల్ల కొంచెం కష్టమైనా కానీ పేస్ మేకర్ వేసే పరిస్థితి రాలేదు.. పోస్ట్ ఆపరేటివ్ పీరియడ్ లో చాలా కష్టంగా గడిచింది..కానీ ఆ పేషెంట్ బాగా కోలుకున్నాడు ఈరోజు డిశ్చార్జ్ కు వచ్చాడు.. అతని వాల్వ్ అనగా మనము మార్చిన ప్లాస్టిక్ కవాటం కూడా బాగా పనిచేస్తూ ఉంది మరియు బైపాస్ కూడా బాగా సక్సెస్ఫుల్గా పనిచేస్తుంది.. అతను రక్తం పలుచబడడానికి కావలసిన యాంటీబయాటిక్స్ మందులు మిగతా మెడిసిన్స్ జీవితాంతం వాడాల్సిన అవసరం ఉంటుంది.. అవి ప్రభుత్వం ఉచితంగా మన ఆసుపత్రిలోనే ఇస్తుంది.. ఇది క్లిష్టమైన ఆపరేషన్ అయినా కానీ అనుభవం ఉన్న వైద్యుల చేతిలో సక్సెస్ఫుల్గా చేయవచ్చు.. వయసు అనేది పెద్ద క్రైటీరియా కాదు ఎవరికైనా చేయొచ్చు. ఎన్టీఆర్ వైద్య సేవలో ఈ ఆపరేషన్ ఉచితం చేయడమే కాకుండా అతనికి మందులు కూడా ఉచితంగా వస్తాయి. చాలామంది ప్రైవేట్ ఆస్పత్రిలు ఉన్నాయి కదా ఇక గవర్నమెంట్ ఆసుపత్రిలు ఎందుకు అని అనుకుంటూ ఉంటారు. ఎక్కడైనా ఎన్టీఆర్ వైద్య సేవ వర్తిస్తుంది కదా అనే అభిప్రాయంలో ఉంటారు. కానీ ఇలాంటి కాంప్లికేట్ అయిన ఆపరేషన్లు ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్ లో లాస్ వస్తాయి అనుకున్న ఆపరేషన్లో ప్రవేట్ లో చేయరు.. లేదా కొంచెం పేమెంట్ కట్టమని అడుగుతారు. అటువంటివి కూడా కట్టలేని వారికోసం ప్రభుత్వాసుపత్రిలు ఉండాలి. అటువంటి వారికి అయినా చేసేకి గవర్నమెంట్ ఆసుపత్రులు కూడా ఉండాలి. అప్పుడే ప్రజలకు మంచి సౌకర్యం కలుగుతుంది. 90% ప్రైవేట్ ఆసుపత్రులకే వెళుతూ ఉంటారు ఇప్పుడు కార్పొరేట్ కల్చర్ ఎక్కువగా ఉంది.. దానిని మనము నివారించలేం ఎందుకంటే అది ఒక సోషియల్ ప్రాబ్లం.. ప్రజలందరికీ కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించలేవు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలు ప్రైవేటు ఆసుపత్రిలు కలిసి కట్టగా మంచి ఆరోగ్యం అందుబాటులోకి వస్తుంది.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

### 20 కేజీలు గంజాయి, కార్ సీజ్ కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్






కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): జిల్లాలో గంజాయి రవాణా ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి ఉల్లంఘనకు పాల్పడ్డారు. కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ నేతృత్వంలో కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బళ్లారి చౌరస్తా ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సోమవారం పోలీసులు కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ముఠా సభ్యులు ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని కర్నూలుకు రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో, పోలీస్ విచారణ వేగవంతం చేశారు. ఒక కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిపై పోలీసులు అనుమానం రావడంతో కారును డ్రైవర్లు బలవంతంగా ఆపి తనిఖీ చేశారు. 20 కేజీ గంజాయి, కారు సీజ్ చేశారు. విచారణలో వారు అరకు నుంచి వచ్చినట్టు వెల్లడించగా, ఇంకా లోతుగా దర్యాప్తు చేయగా కారు డోర్లలో ప్లాస్టిక్ రాపర్లలో చుట్టిన 20 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. 80 వేల గంజాయిని కొనుగోలు చేసి, ఒక్కో పాకెట్ రూ. 500 చొప్పున అమ్ముకుని మొత్తంగా రూ. 4 లక్షలు సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ముఠా సభ్యులు కర్నూలుకు వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు టయోటా గ్లాంజా కారును సీజ్ చేశారు. ఈ కేసులో ఐదుగురు యువకులు అరెస్ట్ అయ్యారు. నిందుతుల వివరాలు మీనుగ నరేంద్ర (మాదన్న నగర్, పంచలింగాల, కర్నూలు), నల్లగొట్టి ఉమేష్ చంద్ర (ధర్మపేట, కర్నూలు), సిరిగిరి మృత్యుంజయ రెడ్డి (ఎస్ఎస్ నగర్, జిల్లా కోర్టు సమీపం, కర్నూలు), షేక్ మహమ్మద్ ఆరిఫ్ (ఎస్బీఐ కాలనీ, కర్నూలు), పగిద్యాల చాకలి గోవర్ధన్ (కొత్తపేట, కర్నూలు) తెలిపారు. ×తల్లిదండ్రులకు పోలీసుల విజ్ఞప్తిపిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, ఎవరైనా గంజాయికి అలవాటు పడుతున్నారని కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ విక్రమ్ సింహ కోరారు. సూచించారు. అప్పుడు వారికి మానసిక కేంద్రాల్లో చికిత్స అందించగలామని పోలీసులు తెలిపారు. పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి...

### పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నా భార్యకు ఎస్ బి ఐలో అసిస్టెంట్ మెనేజర్ ఉద్యోగం ఇప్పిసామని చెప్పి మాసుమాన్ దొడ్డి గ్రామానికి చెందిన ఉపేంద్ర రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఎమ్మిగనూరు , మసీదు పురం గ్రామానికి చెందిన కొండయ్య ఫిర్యాదు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో తెలియని వ్యక్తులు ఫోన్ చేసి భయాందోళనకు గురి చేశారని, వాట్సాప్ లో ఫేక్ వారెంట్ పంపి 2 రోజుల పాటు ఎవరికి చెప్పనివ్వకుండా భయ బ్రాంతులకు గురి చేసి, ఆస్తులను సీజ్ చేస్తామని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేసి రూ. 8 లక్షల 40 వేలు తీసుకున్నారని రికవరీ చేసి న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. నా కంది పంట ను ముగ్గురు వ్యక్తులు కలిసి ఉద్ధేశపూర్వకంగా నాశనం చేసి నష్టం కలిగించారని చట్ట ప్రకారం న్యాయం చేయాలని ఉలిందకొండ గ్రామం కు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. జామీను(ష్యూరిటి)ఇచ్చి ట్రాక్టర్ ఇప్పించాను. ట్రాక్టర్ తీసుకున్న రామాంజనేయులు గౌడ్ నమ్మించి, మోసగించి ట్రాక్టర్ తో ఉడాయించి వెళ్ళిపోయాడు , పరారీలో ఉన్న అతని పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన సుదర్శన్ ఫిర్యాదు చేశారు. ఇల్లు బాడుగ కి ఇచ్చాము. కోర్టు ద్వారా ఉత్తర్వులు వచ్చినా కూడా ఖాళీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, బుధవార పేట కు చెందిన మాదక్క ఫిర్యాదు చేశారు. మండల సర్వేయర్ , గ్రామ సర్వేయర్ , గ్రామ తలారి , వి.ఆర్.ఓ , కురువ తిప్పన్న కలిసి 3 ఎకరాల 70 సెంట్ల భూమి లో కొంత భాగాన్ని ఆక్రమించడానికి పొలం దగ్గర హద్దు రాళ్ళు తీసివేసి ముందుకు జరిపినారని న్యాయం చేయాలని పత్తికొండకు చెందిన పెద్దహుల్తెన్న ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐలు పాల్గొన్నారు.

## అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించండి:జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర): అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం..

### 24 గంటలు అందుబాటులో ఉంటాం ...

### తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

తిరుపతి, శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్. సుబ్బారాయుడు తెలియజేశారు. ఆదివారం మొదట తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పటిష్టంగా ఉంచడమే పోలీసుల ధ్యేయమని, 24 గంటల పాటు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలక వారి పట్ల అత్యంత కఠినంగా ఉంటామన్నారు.

## హసన్ బాధలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ సతీష్ రావు



రామచంద్రపురం, సెప్టెంబర్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు గ్రామ మహిళలకు రేషన్ స్మార్ట్ కార్డ్స్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ వినియోగదారులు సరుకులు తీసుకోవడంలో మరింత సులభతరం చేయడానికి, ఎలాంటి అవతావకలు జరగకుండా ఉండడానికి కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డు ఇవ్వడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈనెల 17వ తేదీ ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీ వరకూ సేవా పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలియజేశారు.అందులో భాగంగా మొక్కలు నాటడం, మెడికల్ క్యాంప్, క్రీడలు,రక్తదాన శిబిరాలు, సామాజిక,సాహిత్య,కళలు, క్రీడలు,విద్య వంటి రంగాలలో విశేష కృషి చేసిన వారిని సన్మానించడం,స్వదేశీ వస్తువుల వాడకంపై ప్రచారం, వికసిత భారత్, ఆత్మ నిర్భల్ భారత్,డిజిటల్ ఇండియాపై చిత్ర లేఖన పోటీలు,ఖాదీ వస్తువులు కొనుగోలు వంటి అనేక సేవా కార్యక్రమాలు రామచంద్రపురం రూరల్ గ్రామాలతో పాటు హసన్ బాద గ్రామంలో కూడా నిర్వహించబడునని,డా:బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆదేశానుసారం ఈ సేవా పక్వాడ 2025 కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండల కన్వీనర్గా తాను,కో కన్వీనరులుగా ఇంధన సత్యనారాయణ,తోలేటి సూర్య వ్యవహరిస్తున్నట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరికుంటపాడులో ఉద్రిక్తత

### మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల ఆందోళన

### భారీగా పోలీసుల మొహరింపు

నెల్లూరు,నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలో నూతనంగా ఓ కొండ ప్రాంతంలో మైనింగ్ చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందేందుకు ప్రజాభిప్రాయ సేకరణ సేకరించారు,ఈ ప్రజాభిప్రాయ సేకరణలో నాలుగు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో తమ ప్రాంతంలో మైనింగ్ చేపట్టవద్దని మైనింగ్ చేపడితే కొండ మొత్తం తవ్వేస్తారని ఈ ప్రాంతంలో వ్యవసాయ పొలాలు, పాడిపంటలు వర్షాధారంతోనే తమ నాలుగు గ్రామాల ప్రజలు జీవిస్తున్నారని అంటున్నారు. మైనింగ్ చేపడితే ఈ కొండ మొత్తం కనుమరుగైపోయి తమ బతుకులు చిద్రమైపోతాయని పశువులు కూడా తినేందుకు గడ్డి దొరకదని వాతావరణం మొత్తం కాలుష్యం అయిపోతుందని చెరువులకు నీరు వచ్చే మార్గాలు కూడా మూసుకుపోతాయని కావున తాము బ్రతకాలంటే "మైనింగ్ వద్దు ప్రజలే ముద్దు" అనే నినాదంతో గత మూడు నెలలుగా ఉద్యమం చేపట్టారు ఇటీవల తమ సమీపంలోని జాతీయ రహదారిని దిగ్బంధించడం, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని అడ్డుకోవడం,రాజకీయ నాయకులు మనసుమారాలని దేవాలయాల్లో పూజలు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు, ఈ క్రమంలో అనేక మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు, ఈ నేపథ్యంలో బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈరోజు సాయంత్రం మూడు గంటలకు వరికుంటపాడు మండలం లోని మైనింగ్ వద్దు అంటున్న గ్రామాలలో పర్యటిస్తారు అన్న సమాచారంతో పోలీసులు పెద్ద ఎత్తున మొహరించారు,ముందుగా వరికుంటపాడు మండలంలో కొన్ని గ్రామాలతో పాటు ఉదయగిరి సర్కిల్ పరిధిలో 144 సెక్షన్ తో పాటు పోలీస్ యాక్ట్ 1912 సెక్షన్ 30 ని కూడా అమలు చేస్తున్నామని ఉదయగిరి నియోజకవర్గంలో ప్రదర్శనలు, గుంపులుగా చేరడాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, సందర్శనాలు లాంటివి చేయరాదని పోలీసులు నోటీసులు జారీ నిర్వహించారు, ఎన్నికల సమయంలోనూ లేక లా అండ్ ఆర్డర్ గతితప్పినప్పుడు మాత్రమే పోలీసులు తమ బలప్రదర్శనను ప్రదర్శిస్తారు,అలాంటిది ఈరోజు బోడే రామచంద్ర యాదవ్ వరికుంటపాడు మండలంలో పర్యటిస్తారా లేకుంటే ఆయన్ను పోలీసులు అడ్డుకుంటారా అనేది చూడాలి,ఇటీవలే నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలో ఇండోసోల్ కంపెనీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కందుకూరు నియోజకవర్గానికి వెళ్లాలనుకున్న బోడే రామచంద్ర యాదవ్ ను వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించేశారు, ఈరోజు కూడా రామచంద్ర యాదవ్ నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంకు వస్తారా లేకుంటే పోలీసులు అడ్డుకుంటారా అని తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది..

# కాజులూరులో సేవాకార్యక్రమాలకు జనసేన యువనేత నాగేంద్ర శ్రీకారం

### తనయుడు సంకల్పంలో తల్లి దండ్రులు ప్రోత్సాహం







కాజులూరు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర)జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో పయనిస్తున్న బందనపూడి సర్పంచ్ డేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డేగల నాగేంద్ర తాను డేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా చేయదలచుకున్న సేవా కార్యక్రమాలను మండల కేంద్రమైన కాజులూరులో శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆదివారం నాగేంద్ర తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణ లునాగేంద్ర ఇటివల దత్తత తీసుకున్న అన్యం కృష్ణవేణిని, ఆ కుటుంబాన్ని కలిసారు.ఈసందర్భంగా నాగేంద్రకు సోదరి సామాను రాలు అయిన కృష్ణవేణికి సర్పంచ్ దంపతులు చేతులమీదుగా కొత్తబట్టలు అందజేసి ఆ కుటుంబంతో కొంతసేపు ముచ్చటించి తమ ఆనందాన్ని వారితో పంచుకున్నారు. అంతటితో ఆగకుండా కాజులూరులో ఆదివారం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయ షేడ్ నిర్మాణానికి రూ.25,000 రూపాయలు రామాలయ కమిటీకి సర్పంచ్ దంపతులు అందచేసారు.అలాగే ఇదే గ్రామంలో అవసరం కోసం ఎదురు చూస్తున్న రెండు కుటుంబాలకు స్థానిక అభిమానుల కోరికి మేరకు ఒక్కో కుటుంబానికి రూ.5,000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందచేసారు.దీంతో నాగేంద్ర అభిమాన నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఇక్కడ గ్రామంలో నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు ఆదివారం డేగల నాగేంద్ర ఫౌండేషన్ ద్వారా ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతో గ్రామంలో నాగేంద్ర సేవా దృక్పథానికి స్థానిక గ్రామ సభలు ఫిదా అయిపోయారు. కారణం గతంలో మాటలతో సరిపెట్టే వారిని చవిచూసిన ప్రజలు తాను ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు జరిపే సహృదయంతో పార్టీలు,కులమతబేదాలకు అతీతంగా ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వస్తున్న నాగేంద్రకు పలువురు అభినందనలు, కృతజ్ఞతలు ,దీవెనలు అందజేశారు. కార్యక్రమాన్ని టీం నాగేంద్ర సభ్యులు దగ్గరుండి విజయవంతం చేశారు .ముఖ్యంగా తనయుడు సంకల్పంలో తల్లిదండ్రులైన తిరుమలవేణి సత్యనారాయణ ప్రోత్సాహనికి ప్రజలు జెజేలు కొడుతున్నారనడంలో సందేహం లేదు.

# త్రాగు నీటి సమస్య పరిష్కరించాలంటూ ప్రజాప్రతినిధులు గళం

### కాజులూరు మండల సమావేశంలో చర్చ






కాజులూరు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర)కాజులూరు మండల పరిదిలో మంచినీటి సమస్య తారాస్థాయిలో ఉందని పలువురు ప్రతినిధులు మండల సమావేశంలో గళం విప్పారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ మాత భారత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ జెఇ రూప మాట్లాడుతుండగా మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు ఒకసారిగా లేచి తమ తమ గ్రామాల్లో త్రాగునీటి సమస్య తారాస్థాయిలో ఉందని ధ్వజమెత్తరు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించలేకపోతున్నామని సవదృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామాల్లో ప్రతి చోట మోటర్లు వేయడం ద్వారా వచ్చే కొద్దిపాటి త్రాగునీరు శివారు ప్రాంతాలకు రావటం లేదని , ట్యాంకర్ నుండి నీరు వదిలే సమయంలో కరెంటు కట్ చేస్తే తప్ప త్రాగునీరు ప్రజలకు అందించలేని పరిస్థితి నెలకొందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాంబాబు మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్ అనుమతితో బంధనపూడి గ్రామం నుండే మోటార్లును తొలగించే ప్రక్రియ మొదలు పెట్టమని అయితే ఆ విషయంలో ప్రతి ఒక్కరు ఏకతాటిపై లేకపోవడం కారణంగా విజయవంతం కాలేదన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు సహకరిస్తే మోటర్లు తీసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రాంబాబు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. కాజులూరు తాసిల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించి మండల పరిధిలో దళారుల నమ్మవద్దని నేరుగా అధికారులు కలిసి తమ తమ అవసరాలు తీర్చుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలో వాస్తవానికి సోమవారం మాత్రమే గ్రీవెన్స్ నిర్వహిస్తామని కానీ తాను ప్రతిరోజు మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నానని రెవిన్యూ పరంగా ఏ పనులు ఉన్నా నేరుగా రావచ్చు అని ఆయన సభలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వి . అశోక్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు అందజేశామన్నారు. ఆధునిక పరమైన అవసరాలకు రైతులకు డ్రోన్లు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని పది లక్షల రూపాయల విలువచేసే డ్రోన్లకు రెండు లక్షల రూపాయలు కడితే ఇవ్వనున్నట్లు ఏవో పేర్కొన్నారు. ఇప్పటికే మండల పరిధిలో కోలంక గొల్లపాలెం గ్రామాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మంజేరు సొసైటీలో ఎరువులు బ్లాక్ మార్కెట్కు తరలించి అమ్మేసారని వాటిపై ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంజేరు సర్పంచ్ గుంటూరి అప్పారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఏవో మాట్లాడుతూ ఈ విషయంలో ఎంక్వయిరీ చేసి ఆరోపణలు రుజువైతే లైసెన్సుల సైతం రద్దు చేసేందుకు వెనకాడబోమని విచారణ చేపడతామని అశోక్ తెలిపారు. అలాగే మంజేరు సొసైటీ శీల,వంటి తాడి, మంజేరు గ్రామాలకు చెందినప్పటికీ సొసైటీ చైర్మన్ తో పాటు, సీఈవో, అకౌండెంట్ సిబ్బంది మంజూరు గ్రామానికి చెందిన వారే కావటంతో ఆ సొసైటీలో భారీస్థాయిలో అవకతవకలు జరిగి రైతులకు అన్యాయం జరుగుతుందని శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ సభదృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలు శాఖలు చెందిన అధికారులు సభలో తమ తమ శాఖల గురించి వివరించారు. ద్రాక్షారామ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిస్వంత్ రాయ్ మాట్లాడుతూ సోసైటి పరంగా రైతులకు ఎఅవసరం ఉన్నా మండల పరిధిలో గల డైరెక్టర్లు ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.అందరంకలిసి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జీవన పాఠాలు నేర్పిన తల్లితండ్రులకు గౌరవం ఇవ్వండి! అలై మద్దా వికాష్






కాజులూరు, సెప్టెంబర్ 15 (శ్రీచక్ర) జీవనపాఠాలు నేర్పిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలై మద్దా వికాష్ పేర్కొన్నారు.ఈమేరకు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు, ఎఫ్ సి ఐ రాష్ట్రస్థాయి సలహా కమిటీ డైరెక్టర్, అలై మద్దా వికాష్ అధ్యక్షతన కాకినాడ టైటాన్ షోరూం అధినేత పిఎన్ మల్లికార్జునరావు (నగేష్) జన్మదిన వేడుకలను టైటాన్ షోరూం ఉద్యోగుల ప్రోత్సాహంతో మెహర్ నగర్ నందు మానవీయ వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, స్నాక్స్ అందజేసారు.అనంతరం అలై వికాష్ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధులను ఆదరించడం మన కర్తవ్యం అని టైటాన్ షోరూం అధినేత నగేష్ జన్మదిన సందర్బంగా ఆయన షోరూమ్ లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు . ఇటువంటి వృద్ధాశ్రమాల్లో ఉన్న వృద్ధులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు . డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న నగేష్ వ్యాపార సంస్థల్లోనే కాకుండా సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని ఆయన గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని అలయన్స్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించడం ఆనందంగా ఉందని అన్నారు. జెడ్ సి అలై బాలత్రిపుర సుందరి మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలు అభినందనీయమని నగేష్ ఇటువంటి పుట్టినరోజు వేడుకలను మరిన్ని జరుపుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులచే వృద్ధులకు దుప్పట్లు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రీజియన్ సెక్రటరీ అలై శ్రీదేవి, డిసిలు అలై వనుం ఉపేంద్రనాథ్,అలై కాకరపల్లి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు అలై కుమార్, కోశాధికారి అలై కొత్త శ్రీరాములు, జాయింట్ సెక్రటరీ అలై గణేష్ , టైటాన్ షోరూమ్ స్టాఫ్ రత్నమాల ఇంచార్జ్, మహేష్, ప్రసాద్, బాబీ,రమాదేవి, రామకుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సునీతమ్మకే టిక్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 15, త్వరలోనే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికలో ఇక్కడ్నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ గెలిచారు. అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందటంతో ఇక్కడ ఉపఎన్నిక రానుంది. దీంతో ఈ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవటం బీఆర్ఎస్ సవాల్ అనే చెప్పొచ్చు. గతంలో కంటోన్మెంట్ లో కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే మృతి చెందటంతో ఉపఎన్నిక జరిగింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. అయితే ఇక్కడ మాత్రం…అలా జరగకుండా పక్కాగా అడుగులు వేసే పనిలో పడింది బీఆర్ఎస్ నాయకత్వం.ఈ ఉపఎన్నిక కోసం ఎవర్నీ అభ్యర్థిగా నిలపాలనే విషయంపై బీఆర్ఎస్ బాగానే కసరత్తు చేసింది. పార్టీకి చెందిన పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను పరిశీలించింది. అంతేకాకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పేరును కూడా పరిశీలించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ కాకుండా…మాగంటి గోపినాథ్ భార్య సునీతకే టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా తెలంగాణ భవన్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్… మాగంటి గోపినాథ్ సతీమణి సునీతకు అండగా పార్టీ ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నప్పుడు గోపీనాథ్ కుటుంబం నియోజకవర్గ ప్రజలను ఆదుకున్నదని… ఇప్పుడు ఆపదలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందంటూ చెప్పుకొచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలతో దాదాపుగా ఆమెకే టికెట్ ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా త్వరలోనే పేరును ప్రకటించే అవకాశం ఉంది.ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్? శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్?కు 64,212 ఓట్లు దక్కిన సంగతి తెలిసిందే.మరోవైపు ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం? జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,04,288 మంది పురుషులు కాగా?. 1,88,356 మంది మహిళలు ఉన్నారు. ఈ ముసాయి జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే సెప్టెంబర్ 17 వరకు అప్లికేషన్లు ఇవ్వొచ్చని సూచించింది.ఇక మార్పులు చేర్పులు మాత్రమే కాకుండా? కొత్తగా ఓటు నమోదు కూడా చేసుకునే వీలు ఉందని ఈసీ తెలిపింది. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 29వ తేదీ వరకు పరిశీలిస్తారు. సెప్టెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఉపఎన్నిక కోసం 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం సెప్టెంబర్ 15 2025

# తురకపాలెంలో యురేనియం అవశేషాలు గుర్తింపు

గుంటూరు, సెప్టెంబర్ 15, గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో వరుస మరణాలతో జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం దీనిపై ఫోకస్ చేసింది. చెన్నైలో చేసిన టెస్టుల్లో యురేనియం ఉన్నట్లు గుర్తించారు.ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో రెండు నెలల్లో ముప్ఫయి మందికి పైగా మరణించడానికి గల కారణాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. అయితే తురకపాలెంలో మరణాలకు ఒక ఆర్ఎంపీ ఇచ్చిన మందులు, ఇన్ ఫెక్షన్లు కారణమయి ఉండవచ్చని ఆ దిశగా విచారణ సాగింది. ఆ ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారించారు. ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్ ను కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. అయితే తాజాగా తురకపాలెంలో మరణాలకు, అనారోగ్య సమస్యలకు యూరేనియం అవశేషాలు కలిసిన నీరు తాగడం వల్లనేనంటూ మరో అధ్యయనంలో వెల్లడి కావడం విశేషం. గ్రామంలో అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. వాటిని ల్యాబ్ కు పంపించారు. అంతేకాదు నీరు, మట్టి నమూనాలను కూడా సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు పంపారు. అయితే నీటి నమూనాలు మాత్రం చెన్నై ల్యాబ్ కు పంపారు. ఈ ల్యాబ్ నుంచి రిజల్ట్ వచ్చినట్లు సమాచారం. అందులో తురకపాలెంలో ఉన్న నీటిలో యురేనియం అవశేషాలు వెల్లడయినట్లు తెలిసింది.తురకపాలెం గ్రామం చుట్టూ అనేక క్వారీలు ఉన్నందునఅక్కడ క్వారీ గుంతల్లో నీటిని ప్రజలు వినియోగిస్తున్నందున ఈ మరణాలు, తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలిసింది. స్ట్రాన్షియం అనే పదార్థంతో పాటు ఈకొలి బాక్టిరియా కూడా నీటిలో ఉన్నట్లు కనుగొన్నారని చెబుతున్నారు. అలాగే గ్రామంలో వివిధ ప్రాంతాల్లో నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపారు. కానీ ఒక్క చోట తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా బాక్టీరియా ఆనవాళ్లు లేవని గుర్తించారు. అయితే చెన్నై నివేదికలో మాత్రం అందుకు విరుద్ధంగా ఫలితాలు రావడంతో అక్కడి తాగు నీటి వల్లనే ఈ మరణాలు, తీవ్రమైన అనారోగ్యానికి కారణాలుగా వైద్యులు భావిస్తున్నారు. యురేనియం శరీరంలోకి వెళితే చాలా వెళితే చాలా ప్రమాదమని, దీనిద్వారా తొలుత కిడ్నీలకు, తర్వాత చర్మ సంబంధితమైన వ్యాధులు తలెత్తడమే కాకుండా మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, ఎముకలను దెబ్బతినడం ఖాయమని, అవే మరణాలకు కారణం కావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పరిశోధన కోసం గ్రామంలోని త్రాగు నీరు, మట్టి, స్థానికుల రక్త నమూనాలను సేకరించి చెన్నై, ఎయిమ్స్, గుంటూరు జీజీహెచ్ ల్యాబ్‌లకు పంపించారు. రెండు నెలల వ్యవధిలో 30 మందికి పైగా చనిపోవడంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. జ్వరాలు వస్తున్నాయని ఆస్పత్రికి తీసుకెళ్తే మళ్లీ ఇంటికి తిరిగొచ్చే వారు తక్కువ అని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్న జ్వరాలకే ప్రాణాలు పోతున్నాయని, దీని వెనుక ఏదో పెద్ద కారణం ఉందని తురకపాలెం వాసులు అధికారులకు తెలిపారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు.జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలోని వైద్య నిపుణులు గుంటూరు శివారులోని తురకపాలెంను మంగళవారం (సెప్టెంబర్ 9న) సందర్శించారు. అసాధారణ మరణాలకు కారణాలపై ఎన్‌సీడీసీ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ హేమలత, నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం గ్రామంలో సమీక్షించింది. గ్రామస్తులను అడిగి పరిస్థితి తెలుసుకుని, కొన్ని వివరాలు సేకరించారు. చెన్నైలో పరీక్షించిన నీటి నమూనాల ఫలితాలు శనివారం వెలుగులోకి వచ్చాయి. అందులో తురకపాలెం పరిసరాల నీటిలో యురేనియం అవశేషాలు ఉన్నట్టు తేలింది. ఈ ప్రాంతంలో రాళ్ల క్వారీలు విస్తారంగా ఉండటం, వాటిలోనే స్థానికులు పని చేయడం, అలాగే ఆ క్వారీ గుంతలలోని నీటిని వినియోగించడమే ఈ సమస్యకు కారణమయ్యుండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అలాగే, నీటిలో స్ట్రాన్షియం అనే హానికర మూలకం మరియు ఈకొలి బ్యాక్టీరియా కూడా ఉన్నట్లు చెన్నై నివేదికలో తేలింది. అయితే, మొదటిసారిగా నిర్వహించిన పరీక్షల్లో మాత్రం బ్యాక్టీరియా కేవలం ఒకేచోటే ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై చెన్నై నివేదిక ఫలితాలు కొంత భిన్నంగా వచ్చాయని అధికారులు తెలిపారు.యురేనియం మానవ శరీరానికి ఎంతో ప్రమాదకరం అని డాక్టర్లు చెబుతున్నారు. ఇది తాగునీరు లేదా ఆహార మార్గంలో శరీరంలోకి ప్రవేశిస్తే మొదటగా మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలుగుతుంది. అనంతరం చర్మ సమస్యలు, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులు, ఎముకలకు దెబ్బతీసి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. పూర్తి సమాచారం మాత్రం ఇంకా అందాల్సి ఉండటంతో గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దీనిపైఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అప్పటి వరకూ వారికి రోజూ భోజనం, మంచినీరు అందించాలని నిర్ణయించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సందడి షురూ

విజయవాడ, సెప్టెంబర్ 15, ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. మొత్తం నాలుగు విడతల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ వచ్చే ఏడాది మార్చిలో పదవీ విరమణ చేయనున్నారు. ఈ లోపే స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసి పదవీ విరమణ చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. అయితే అధికార పార్టీలో సన్నాహాలు ప్రారంభం అయ్యాయి కానీ.. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కదలిక లేదు. కేంద్ర బలగాల సాయంతోనే ఎన్నికలు నిర్వహిస్తేనే అన్నమాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వినిపిస్తోంది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా తీసుకుంటుందో అర్థమవుతోంది. గత అనుభవాల దృష్ట్యా స్థానిక సంస్థల విషయంలో జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎన్నో రకాల ట్విస్టులు కొనసాగాయి. చంద్రబాబు హయాంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు నిమ్మగడ్డ రమేష్ కుమార్. అదే సమయంలో కరోనా వచ్చింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తన ఆదేశాలు పాటించలేదని.. నిమ్మగడ్డ రమేష్ కుమార్ చంద్రబాబు మనిషి అంటూ తప్పించే ప్రయత్నం చేశారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరకు కోర్టు ఆదేశాలతో నియమితులయ్యారు నిమ్మగడ్డ. ఆయన కమిషనర్ గా ఉండగానే స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగాయి. అయితే ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్నీ ఉన్నారు. ఆమె జగన్ హయాంలో నియమితులయ్యారు. కానీ ఇప్పుడు ఆమె ఎన్నికల నిర్వహణకు ప్రతిపాదనలు పెడితే ప్రభుత్వం నుంచి ఆమోదముద్ర వచ్చింది. ఇప్పటికే ఆమె నేతృత్వంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు జరిగాయి. ఆమెపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రకరకాల ఒత్తిడిలు వెళ్లాయి. కానీ ఆమె పెద్దగా చలించలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ స్థాయిలో? ఎలా జరుగుతాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అర్థమయింది. అందుకే ఎన్నికలను బహిష్కరించేందుకు ఆ పార్టీ ఇప్పటినుంచే కారణాలను వెతుక్కుంటుందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఇప్పుడే ఆ పార్టీలో ఆశావహులు ముందుకు వచ్చే అవకాశం లేదు. కనీసం పార్టీ పిలుపు ఇస్తున్న కార్యక్రమాలకు సైతం పార్టీ శ్రేణులు హాజరవుతున్న దాఖలాలు లేవు. పులివెందులతో పాటు ఒంటిమిట్టలో వచ్చిన ఫలితం పార్టీ శ్రేణులకు తీవ్ర కలవరపాటుకు గురిచేసింది. గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నప్పుడే.. ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. అటువంటిది ఇప్పుడు ఈ రెండు జెడ్పిటిసి ఎన్నికల్లో ఓడిపోవడం అనేది ఆ పార్టీకి చాలా నష్టమే. పార్టీలో ఒక అపనమ్మకాన్ని, నైరశ్యాన్ని అలుముకునేలా చేసింది ఈ ఫలితం. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను బాయ్ కట్ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దానికి కారణాలు చెప్పుకునేందుకే.. కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారిక నోటిఫికేషన్ వచ్చిన తర్వాత.. ఒక పద్ధతి ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## అందుబాటులోకి నానో యూరియా

ఏలూరు, సెప్టెంబర్ 15, ఏపీలో యూరియా కొరత పొలిటికల్ హీట్ ఎక్కించింది. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చేసాం అంటూ ప్రకటన చేసింది. కానీ ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూరియాను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. మరోవైపు నానో యూరియా సైతం అందుబాటులోకి వచ్చింది. బస్తాలను మోసుకెళ్లే పని లేకుండా అర లీటర్ నానో యూరియా వాడితే సరిపోతుంది. అంటే ద్రవ రూపంలో ఈ నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. దీని వినియోగం కూడా చాలా సులువు అని చెబుతున్నారు అధికారులు. యూరియా కొరత ఉన్న నేపథ్యంలో ఈ నానో యూరియా వాడాలని అధికారులు సూచిస్తున్నారు. వరి, పత్తి వంటి పంటలపై ఈ నానో యూరియా పిచ్చికారి చేయవచ్చు. గత కొద్దిరోజులుగా అధికారులు అవగాహన పెంచడంతో ఈ నానో యూరియా వాడకం పెరిగిందిఅయితే ఇప్పటివరకు ఏపీలో పాత పద్ధతిలోనే ఎరువులను వాడుతున్నారు. నానో యూరియాత అధిక ప్రయోజనాలు ఉన్న దాని జోలికి పోవడం లేదు. వ్యవసాయ శాఖ నిపుణులు, శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు.. అర లీటరు నానో యూరియాలో ఉంటాయని చెబుతున్నారు.

## ఆదిమూలానికి ఏమైంది...

ఒంగోలు, సెప్టెంబర్ 15, వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం యాక్టివ్ గా ఉండటం లేదు. ఆదిమూలపు సురేష్ వైసీపీ హయాంలోని ఐదేళ్లలో కొన్నాళ్లు విద్యాశాఖ మంత్రిగానూ, మరికొన్నాళ్ల పాటు మున్సిపల్ శాఖ మంత్రిగానూ ఉన్నారు. అయితే ఆయన ప్రభుత్వం మారిన తర్వాత తాను ప్రాతినిధ్యం వహించిన శాఖలకు సంబంధించిన విమర్శలు అధికార పార్టీ నుంచి వచ్చినప్పటికీ ఆయన స్పందిచడం లేదు. పైగా ప్రస్తుతం యర్రగొండపాలెంలో ఉన్న వైసీపీ ఎమ్మెల్యేకు ఇబ్బందికరంగా మారారంటున్నారు. అక్కడ వైసీపీ ఎమ్మెల్యేపై తన అనుచరులతో సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయిస్తున్నారన్న



విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదిమూలపు సురేష్ 2009, 2014, 2019, 2024 లలో జరిగిన ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేశారు. నాలుగు సార్లు పోటీ చేసి మూడు సార్లు విజయం సాధించారు.ఆదిమూలపు సురేష్ దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశారు. తర్వాత వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చారు. 2009 లో కాంగ్రెస్ తరుపున యర్రగొండపాలెం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయనకు యర్రగొండపాలెం అంటేనే ఎక్కువ మక్కువ. అక్కడే తన రాజకీయాలను కొనసాగించాలని గట్టిగా అనుకుంటున్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఆయనను యర్రగొండపాలెం నుంచి తప్పించి కొండపి నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అక్కడ ఓటమితో ఇక కొండపి నియోజకర్గం నుంచి క్యాడర్ కు కూడా దూరంగా ఉన్నారు. 2009లో యర్రగొండపాలెం నుంచి పోటీచేసిన ఆదిమూలపు సురేష్ తొలిసారి గెలిచారు. అయితే వైఎస్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన జగన్ తో కలసి ప్రయాణం చేయాలని నిర్ణయించారు. జగన్ 2014 ఎన్నికల్లో ఆదిమూలపు సురేష్ ను సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అప్పుడు అధికారంలోకి రాలేదు. 2019 ఎన్నికలకు వచ్చేసరికి సంతనూతలపాడు నుంచి ఆదిమూలపు సురేష్ ను మళ్లీ యర్రగొండపాలెంకు జగన్ పంపించి అక్కడి నుంచి పోటీ చేయించారు. అక్కడి నుంచి విజయం సాధించారు. జగన్ తొలి కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. రెండున్నరేళ్ల తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఆదిమూలపు సురేష్ ను జగన్ కేబినెట్ లో కొనసాగించారు. అయితే ఈసారి విద్యాశాఖ కాకుండా మున్సిపల్ శాఖకు మార్చారు. ఆదిమూలపు సురేష్ కారణంగానే తన సొంత బంధువును బాలినేనిని కూడా జగన్ పక్కన పెట్టారు.జగన్ సొంత జిల్లా అయిన కడపకు ఆయనను ఇన్‌ఛార్జి మంత్రిగానూ నియమించారు. అంత నమ్మకాన్ని జగన్ సురేష్ పై ఉంచారు. కానీ అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తనను యర్రగొండపాలెం నుంచి కొండపి పంపించడంపై ఆయన కొంత ఇబ్బంది ఫీలవుతున్నారు. 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ నుంచి గెలవడంతో అక్కడకు కూడా వెళ్లలేక హైదరాబాద్ కే ఆదిమూలపు సురేష్ పరిమితమయ్యారంటున్నారు. అయితే తనకు బలమైన అనుచరులు, క్యాడర్ ఉన్న యర్రగొండ పాలెంలో ఆదిమూలపు సురేష్ వేలు పెడుతుండటం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వర్గాన్ని తయారు చేయడంతో పార్టీ నాయకత్వం కూడా సీరియస్ కావడంతో ఇక ఏపీ రాజకీయాలకు ఆదిమూలపు సురేష్ దూరంగా ఉన్నారని తెలిసింది. ఐదేళ్లు మంత్రి పదవి ఇచ్చినా జగన్ కు కష్టకాలంలో మాత్రం దూరంగా ఉండిపోయిన ఆదిమూలపు సురేష్ పై వైసీపీ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నారు.

## జగన్ తో కలిసేది ఎవరు

నెల్లూరు, సెప్టెంబర్ 15, రాజకీయం రాజకీయంగానే చేయాలి. రాజకీయ కోణంలోనే చూడాలి. ఎవరి అవసరం.. ఏ పార్టీ అవసరం ఎప్పుడొస్తుందో తెలియదు. అందుకే మిగతా రాజకీయ పార్టీలతో సఖ్యత గానే ఉండాలి. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబును మెచ్చుకోవాల్సిందే. ఎందుకంటే ఆయన ప్రతి పార్టీతోను మంచి సంబంధాలే నడుపుతారు. ఏ పార్టీతో వైరం పెట్టుకోరు. ఆయన చరిత్ర తీసుకుంటే ఇట్టే అర్థం అవుతుంది. వైసిపి హయాంలో రాజకీయ సంక్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు కూడా ఆయనకు వామపక్ష నేతల మద్దతు లభించింది. విధానపరమైన అంశాల్లో తప్పించి.. వామపక్ష నేతలతో ఎప్పుడూ సఖ్యత గానే మెలుగుతారు. ఈసారి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వామపక్ష నేతల అభిప్రాయాలను గౌరవిస్తున్నారు. వారి వినతులను పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే ఆ విషయంలో జగన్మోహన్ రెడ్డి మాత్రం కాస్త భిన్నం. తనకు ఎవరి అవసరం లేదని.. ప్రజా మద్దతు ఉందని ఇతర రాజకీయ పార్టీలను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు అది ఆయనకే శాపంగా మారింది.జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఇండియా కూటమి అవతరించింది. జాతీయ పార్టీగా కాంగ్రెస్ సారధ్య బాధ్యతలు చూస్తోంది. కానీ అది అధికారికంగా కాదు. అయితే ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా కీలక భాగస్వాములు. అయితే ఏ రాష్ట్రంలోనైనా ప్రతిపక్షానికి వామపక్షాల బలం అవసరం. ప్రజా పోరాటాలు రాజకీయ పార్టీలు చేస్తే ప్రజలు ఒకలా కనెక్ట్ అవుతారు. అదే వామపక్షాలు, ప్రజా సంఘాలు చేస్తే ప్రజల్లోకి ఆ ఉద్యమ ఫలాలు బాగా వెళ్తాయి. అందుకే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు వామపక్షాలతో కలిసి పోరాటాలు చేశారు. ప్రజా పోరాటాల విషయంలో అందర్నీ కలుపుకొని వెళ్లేవారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు ఇతర రాజకీయ పార్టీలకు పిలుపునివ్వడం మాత్రం విశేషం.అయితే జగన్మోహన్ రెడ్డి పిలుపునకు వామపక్షాలతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దగా రెస్పాన్స్ రావడం లేదు. ఇటీవల ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ, ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యంతో నిర్మిస్తామని సీఎం చంద్రబాబు క్యాబినెట్ భేటీలో వెల్లడించారు. అయితే అది పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్రగా అభివర్ణించారు జగన్మోహన్ రెడ్డి. దీనిపై రాష్ట్రస్థాయిలో ఉద్యమించేందుకు సిద్ధపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నారు. కానీ సహకరించేందుకు కాంగ్రెస్ పార్టీ కానీ.. వామపక్షాలు కానీ ముందుకు వచ్చే అవకాశం లేదు. గతంలో జగన్మోహన్ రెడ్డి అనుసరించిన వైఖరి ఒక కారణం కాగా.. ఇటీవల రాష్ట్రపతి ఎన్నికల్లో వ్యవహరించిన తీరు మరో కారణంకూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో పోరాటం చేశారు. ఆ సమయంలో కొన్ని జాతీయ పార్టీల నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. ప్రధానంగా ఇండియా కూటమిలోని ఉన్న కీలక పార్టీల నేతలు వెళ్లి మద్దతు ప్రకటించారు. అయితే ఆ సమయంలో వామపక్ష నేతలు కానీ.. కాంగ్రెస్ పార్టీకి కానీ కనీస సమాచారం లేదు. నాడు జాతీయస్థాయిలో జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపిన పార్టీలు ఇప్పుడు ఏపీలో లేవు.



విజయవాడ, సెప్టెంబర్ 15 )ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, అందులో తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కేఎస్ జవహర్ మళ్లీ అధిష్టానానికి దగ్గరయ్యారు. ఆయన వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కోసం ఇప్పటి నుంచే తన ప్రయత్నాలు మొదలు పెట్టినట్లుంది. కేఎస్ జవహర్ కు 2024 లో జరిగిన ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. ఆయన 2014లో కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన జగన్ వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడమే కాకుండా మంత్రి పదవి కూడా వరించింది. అయితే కొవ్వూరు నియోజకవర్గంలోని టీడీపీ నేతలతో పొసగక పోవడంతో ఆయన రాజకీయ జీవితంలో స్పీడ్ కు కొంత ఫుల్ స్టాప్ పడినట్లయిందన్నది వాస్తవం. కొవ్వూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కె. జవహర్ ను అక్కడి నేతలు వ్యతిరేకించడంతో 2019 ఎన్నికలలో ఆయనను తిరువూరుకు చంద్రబాబు పంపించారు. అయితే అక్కడ ఆయన వైసీపీ అభ్యర్థి రక్షణ నిధి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తిరువూరు మొన్నటి ఎన్నికల్లో కొలికపూడి శ్రీనివాసరావుకు కేటాయించారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్న కొలికపూడికి టిక్కెట్ ఇవ్వడంతో ఆయన అక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తిరువూరు లో కొలికపూడికి, అక్కడి పార్టీ నేతలకు, క్యాడర్ కు పడకపోవడం, అనేక వివాదాలు చోటు చేసుకుంటుండటంతో జవహర్ చూపు తిరిగి తిరువూరు పై పడిందని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జవహర్ తిరువూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొవ్వూరు కంటే ఆయనకు తిరువూరు పైనే ప్రస్తుతం దృష్టి ఉన్నట్లు కనపడుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చంద్రబాబు భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల్లో జవహర్ కు కీలకమైన పోస్టు లభించింది. ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులయ్యారు. కొవ్వూరు నియోజకవర్గంలో బలమైన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు తనను తిరిగి కొవ్వూరుకు రానివ్వరన్న నమ్మకంతో ఆయన తిరువూరునే ఎంచుకుంటున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన సన్నిహితుల వద్ద కూడా తాను తిరువూరును ఎంచుకుంటానని చెబుతుననట్లు తెలిసింది. జవహర్ ను ఎన్నికల సమయంలో రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. అయినా సరే కొవ్వూరు వద్దు.. తిరువూరు ముద్దు అంటున్నారట జవహర్. మరి చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తెలియకపోయినా తన ప్రయత్నంలో లోపం లేకుండా చూసుకుంటున్నారట.

## పోరాటాలకు సిద్ధమౌతున్న వైసీపీ

విజయవాడ, సెప్టెంబర్ 15, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త పోరాటాలకు సిద్ధం అవుతోంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని తప్పుపడుతూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి రెడీ అవుతోంది. ఈ విషయంలో ఇతర రాజకీయ పక్షాల సహకారం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు తమతో కలిసి రావాలని కోరారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడే పునాదుల స్థాయిలో ఉన్న భవనాలను చూపించి.. ఇదేనా మెడికల్ కాలేజీలు అంటూ టిడిపి ప్రశ్నిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం నేతలు పెద్దగా మాట్లాడడం లేదు. ఒకరిద్దరు తప్పిస్తే గట్టిగా రిప్లై ఇవ్వలేకపోతున్నారు. దీనిపై విమర్శలు రావడంతో అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి రోజా ఈ అంశంపై మాట్లాడడం విశేషం. కొద్దిరోజులుగా రోజా కనిపించడం లేదు. ఆమె అరెస్టు ఉంటుందని అంతటా ప్రచారం జరిగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వ ఆరోపణ. దీనిపై విజిలెన్స్ విచారణ కూడా ప్రారంభం అయింది. పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్ విచారణలో తేలింది. ఈ క్రమంలో అప్పటి మంత్రిగా వ్యవహరించిన రోజాతో పాటు శాప్ చైర్మన్గా ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి సైతం ఈ కుంభకోణంలో హస్తం ఉందని విజిలెన్స్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లో ఖచ్చితంగా మాజీ మంత్రి రోజా అరెస్టు జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పటినుంచి రోజా సైతం వ్యూహాత్మకంగా సైలెంట్ అయ్యారు. అయితే ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలో ఏకంగా హోంమంత్రి వంగలపూడి అనిత పై విరుచుకుపడ్డారు రోజా. తద్వారా తన అరెస్టు విషయంలో భయపడడం లేదని తెలుస్తోంది. తనను అరెస్టు చేస్తే సానుభూతి వర్కౌట్ అవుతుందని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే గట్టి వాయిస్ తోనే రోజా ఇప్పుడు ముందుకు వచ్చారు.జగన్మోహన్ రెడ్డిక్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు రోజా. ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 2024 డిసెంబర్లో ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. అయితే అప్పట్లో ఆ క్రీడా పోటీలపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. వాలంటీర్లే ఎంపైర్లుగా మారగా.. వైసీపీ సానుభూతిపరులతో క్రీడా పోటీలు నిర్వహించి పెద్ద ఎత్తున నిధులను పక్కదారి పట్టించారన్న విమర్శ ఉంది. నాసిరకం క్రీడా పరికరాలను అందించి భారీగా నిధులు గోల్మాల్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. అయితే దీనిపై అన్ని జిల్లాల నుంచి విజిలెన్స్ విచారణ జరిగింది. మాజీ మంత్రి రోజాతో పాటు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని అరెస్టు చేస్తారని టాక్ నడిచింది. అయితే కొన్ని రోజులపాటు రోజా సైలెంట్ గా ఉన్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా మీడియా ముందుకు వచ్చి ఏకంగా వంగలపూడి అనితకు సవాల్ చేశారు. మెడికల్ కాలేజీలపై అనిత తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తనతో వస్తే పాడేరు మెడికల్ కాలేజీని చూపిస్తానంటూ సవాల్ చేశారు. మొత్తానికి అయితే కూటమి కేసుల విషయంలో డోంట్ కేర్ అన్నట్టు రోజా వ్యవహార శైలి ఉంది. మరి కూటమి నుంచి ఎలాంటి రిప్లై ఉంటుందో చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## హార్ధిక్ పాండ్యా జీవితంలోకి కొత్త నటి!

భారత స్టార్ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా మరోసారి తన వ్యక్తిగత జీవితం కారణంగా వార్తల్లో నిలిచారు. మొదట భార్య నటాషా నుంచి విడాకులు తీసుకున్న తర్వాత కొద్దికాలం బ్రిటీష్ గాయని జాస్మిన్ వాలియాతో డేటింగ్ చేశారు. అయితే తాజాగా హార్ధిక్ పాండ్యాకు సంబంధించిన ఓ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. దానిని చూసి హార్ధిక్ జాస్మిన్‌తో కూడా విడిపోయి, ఒక నటి-మోడల్‌తో కొత్త బంధం మొదలుపెట్టారని ప్రచారం జరుగుతోంది. జాస్మిన్ వాలియాతో విడిపోయిన తర్వాత, హార్ధిక్ ఇప్పుడు ఈ నటితో సంబంధంలో ఉన్నాడని పుకార్లు వినిపిస్తున్నాయి. ఆ వీడియోలో కనిపించిన ఆ నటి-మోడల్ ఎవరో తెలుసుకుందాం. కుకీ నేత ఇంటికి నిప్పుపెట్టిన గుంపు 2020లో నటాషా స్టాంకోవిచ్‌ను పెళ్లి చేసుకున్న హార్ధిక్ పాండ్యా ఏదేళ్ల తర్వాత ఆమెతో విడిపోయారు. హార్ధిక్ పాండ్యా తన భార్యను మోసం చేశాడని చాలా సార్లు ఆరోపణలు వచ్చాయి.




ఇప్పుడు మళ్లీ జాస్మిన్ వాలియాను విడిచిపెట్టి నటి-మోడల్ మహియెకా శర్మతో ప్రేమలో పడ్డారని పుకార్లు జోరందుకున్నాయి. ఎలా పుకార్లు మొదలయ్యాయి? ఈ పుకార్లన్నీ ఒక వీడియో రెడ్డిట్‌లో వైరల్ అయినప్పటి నుంచి మొదలయ్యాయి. ఆ వీడియోలో ఒక సెల్ఫీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ వ్యక్తి మసక మసకగా కనిపించాడు. ఆ తర్వాత వచ్చిన పోస్టులో జెర్సీ నెంబర్ 33 గురించి ప్రస్తావన వచ్చింది. ఇది హార్ధిక్ పాండ్యాకు సంబంధించింది. దీంతో ఆన్‌లైన్లో కొత్త టోర్నమెంట్, కొత్త గర్ల్ ఫ్రెండ్ వంటి వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ఇది వారి వ్యక్తిగత జీవితంపై ఆసక్తిని పెంచింది. సోషల్ మీడియాలో పుకార్లకు ఊతం హార్ధిక్ పాండ్యా, మహియెకా శర్మ ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు ఫాలో అవుతున్నట్లు గుర్తించిన తర్వాత ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆ తర్వాత హార్గిక్ పాండ్యా ధరించే రోబ్ గౌన్‌తో మహియెకా కనిపించిన ఒక చిత్రం కూడా వైరల్ అయింది. అయితే మహియెకా క్రికెట్‌కు సంబంధించిన చాలా రీల్స్‌ను లైక్ చేశారు. వాటిలో హార్ధిక్‌కు సంబంధించినవి కూడా ఉన్నాయి. అందుకే ఇది కేవలం స్నేహం కూడా కావచ్చని కూడా కొందరు అంటున్నారు. యాపిల్ నివేదిక ప్రకారం.. మోడలింగ్, నటనా రంగంలోకి రాకముందు మహియెకా శర్మ ఆర్థిక శాస్త్రం, ఫైనాన్స్ చదువుకున్నారు. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి పెద్ద బ్రాండ్ల కోసం ప్రకటనలు, మ్యూజిక్ వీడియోలలో నటించారు. ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఆమెకు మంచి పేరు ఉంది. మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే వంటి ప్రఖ్యాత డిజైనర్ల కోసం ఆమె ర్యాంప్ వాక్ చేశారు. 2024లో ఆమెకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో 'మోడల్ ఆఫ్ ది ఇయర్' టైటిల్ కూడా లభించింది. అధికారిక ధ్రువీకరణ లేదు.. హార్ధిక్ పాండ్యా, మహియెకా శర్మ ఈ సంబంధం గురించి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. అంతకు ము?ందు హార్ధిక్ పేరు బ్రిటీష్ గాయని జాస్మిన్ వాలియాతో ముడిపడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వారిద్దరు తరచుగా కలిసి కనిపించేవారు. జాస్మిన్ కూడా హార్ధిక్ మ్యాచ్‌లలో అతడిని ప్రోత్సహించడానికి వెళ్లేవారు. ఇప్పుడు అభిమానులు ఈ విషయంపై ఏదైనా అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వర్షార్పణం.. సౌతాఫ్రికా, ఇంగ్లండ్ మూడో టి-20 రద్దు.. సిరీస్ డ్రా

నాటింగ్‌హామ్: ఇంగ్లండ్. సౌతాఫ్రికా మధ్య మూడు టి-20ల సిరీస్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించింది. ఆ తర్వాత జరిగి రెండో టి-20ల్ ఇంగ్లండ్, భారీ తేడతో నెగ్గింది. అయితే ఆదివారం నాటింగ్‌హామ్ వేదికగా సిరీస్ విజేతను నిర్ణయించే మూడో టి-20 మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ, వర్షం కారణం ఈ మ్యాచ్ రద్దైంది. దీంతో సిరీస్ 1-1గా సమంగా ముగిసింది.కనీసం టాస్ కూడా వేయకుండా ఈ మ్యాచ్ రద్దైంది. తొలి మ్యాచ్‌కి కూడా వరుణుడు అంతరాయం కలిగించాడు. అయితు డక్ వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం దక్షిణాఫ్రికా (ఇనిణ ఖా ాం) 14 పరుగుల తేడాతో గెలిచింది. ఇక రెండో టి-20లో ఇంగ్లండ్ సంచలనం సృష్టించింది. 20 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 304 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఫిల్ సాల్ట్ 60 బంతుల్లో 15 ఫోర్లు, 8 సిక్సులతో 141 పరుగులు చేయగా.. అతనికి జోస్ బట్లర్ మంచి సహకారం అందించాడు. బట్లర్ 30 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో 16.1 ఓవర్లలో 158 పరుగులుకే ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్ 146 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు మూడో మ్యాచ్ రద్దు కావడంతో సిరీస్ డ్రాగా ముగిసింది. అంతకు ముందు జరిగిన వన్డే సిరీస్‌ని సౌతాఫ్రికా 2-1 తేడాతో కైవసం చేసుకుంది.



## పాక్‌పై ఘన విజయం.. అభిషేక్ నయా రికార్డు

దుబాయ్: ఆసియాకప్‌లో భాగంగా దుబాయ్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్.. పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ క్రీజ్‌లో ఉన్నంతసేపు పాక్ బౌలర్లను షేక్ ఆడించాడు. పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డ అభిషేక్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.టీం ఇండియా ఇన్నింగ్స్‌లో అభిషేక్ తొలి బంతినే బౌండరీగా మలిచాడు. ఆ తర్వాతి బంతికి సిక్సర్ బాదాడు. ఇన్నింగ్స్‌లో 13 బంతులు ఎదురుకున్న అతడు.. 2 సిక్సులు నాలుగు ఫోర్లల సాయంతో 31 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పాకిస్థాన్‌పై పవర్‌ప్లేలో అత్యధిక పరుగులు చేసి ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ పేరిట ఉండేది.2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 29 పరుగు చేశాడు. ఆ తరవ్?త అదే వేదికగాపై అదే ఏడాది రోహిత్ శర్మ 28 పరుగులు, ఆ తర్వాత కెఎల్ రాహుల్ కూడా 28 పరుగులు చేశాడు. ఇప్పుడు వీరందరిని అభిషేక్ ఈ రికార్డును తన పేరిట రాసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 127 పరుగులు చేసింది. 128 పరుగుల విజయలక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసింది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌లో 25 బంతులు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించిది.




## పాకిస్తాన్‌ను ఓడించిందన్న సంతోషం అరక్షణం కూడా లేకపాయే.. టీమిండియాకు ఊహించని భారీ నష్టం




ఆసియా కప్ 2025లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా ఆడి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత జట్టు టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా దాదాపుగా సూపర్-4కు అర్హత సాధించింది. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా టీమిండియాకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం ఎదుర్కొంది.గ్రూప్-ఎలో భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. టీమిండియా తమ మొదటి రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లు సాధించి టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. అయితే, నెట్ రన్ రేట్ (ఔఖీఖీ) విషయంలో మాత్రం టీమిండియాకు నష్టం జరిగింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను ముగించింది. దీనితో భారత్ నెట్ రన్ రేట్ 10.483కు చేరుకుంది. కానీ, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో ఛేదించడం వల్ల టీమిండియా నెట్ రన్ రేట్ ఇప్పుడు 4.793కి తగ్గింది.ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌కు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓటమి ఎదురైంది. దీనితో అది గ్రూప్-ఎ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టుకు 2 పాయింట్లు ఉన్నాయి. కానీ, ఈ ఓటమి వారి నెట్ రన్ రేట్‌పై నేరుగా ప్రభావం చూపింది. పాకిస్థాన్ ఎన్ఆర్ఆర్ గతంలో 4.650 ఉండగా, ఇప్పుడు 1.649కి పడిపోయింది. ఒమన్, యూఏఈ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్-బిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. అది ఒక మ్యాచ్ ఆడి, అందులో గెలిచి 2 పాయింట్లు సాధించింది. దాని నెట్ రన్ రేట్ 4.700 ఉంది. శ్రీలంక కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించినప్పటికీ, దాని నెట్ రన్ రేట్ 2.595 ఉ ండటం వల్ల రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్-ఎలో భారత్ వరుసగా రెండు విజయాలు సాధించి సూపర్-4కు చాలా దగ్గరగా చేరుకుంది. పాకిస్థాన్ కూడా ముందుకు వెళ్లాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాలి. గ్రూప్-బిలో ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి

## మ్యాచ్ రిఫరీని తొలగించండి.. డిమాండ్ చేసిన పాకిస్థాన్



దుబాయ్: ఆసియాకప్‌లో ఇండియా, పాకిస్థాన్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌కు రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్(విధులు నిర్వర్తించిన విషయం తెలిసిందే. అయితే ఆయన్ను తక్షణమే ఆసియాకప్ నుంచి తొలగించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డిమాండ్ చేసింది. ఇండియాతో మ్యాచ్ జరిగిన సమయంలో రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వ్యవహార శైలి సరిగా లేదని, ఆయన ఏసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు పీసీబీ ఆరోపించింది.69 ఏళ్ల పైక్రాఫ్ట్.. జింబాబ్వే మాజీ క్రికెటర్. ఆదివారం జరిగిన ఇండో, పాక్ మ్యాచ్‌కు రిఫరీగా చేశాడు. ఆ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు. దీంతో ఈ అంశంపై వివాదం ముదురుతోంది. ఆసియా కప్ నిర్వహణ.. ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ పరిధిలోనే జరుగుతున్నా.. తమ ఫిర్యాదును ఐసీసీకి అందజేసినట్లు పీసీబీ పేర్కొన్నది. తక్షణమే పైక్రాఫ్ట్‌ను టోర్నీ నుంచి తొలగించాలని పీసీబీ చీఫ్ మోసిన నఖ్వీ తెలిపారు.ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ అధిపతిగా ప్రస్తుతం నఖ్వీ కొనసాగుతున్నారు. టీమిండియా క్రికెటర్లు వ్యవహరించిన తీరు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. పాక్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ టాస్ సమయంలో కానీ, మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ఇరు జట్ల ప్లేయర్లు హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు. భారత ఆటగాళ్ల వైఖరిని ఖండిస్తూ పాక్ టీమ్ మేనేజర్ నవీద్ చీమా నిరసన వ్యక్తం చేశారు.


## షేక్‌హ్యాండ్ ఇవ్వని టీమిండియా క్రికెటర్లు.. నిరసన వ్యక్తం చేసిన పాకిస్థాన్

దుబాయ్ : ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఏడు వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ ఘటన తర్వాత రెండు దాయాది దేశాలు తలపడ్డాయి. ఈ నేపథ్యంలో భారత క్రికెటర్లు .. పాకిస్థాన్ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు నిరాసక్తత ప్రదర్శించారు. దీన్ని పాకిస్థాన్ జట్టు ఖండించింది. ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ముందు తన నిరసన వ్యక్తం చేసింది. ఆదివారం రాత్రి ఆలస్యంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దీనిపై ప్రకటన రిలీజ్ చేసింది. టీమిండియా చర్యలు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన ?నట్లు పీసీబీ ఆ స్టేట్మెంట్‌లో చెప్పింది.ఆదివారం దుబాయ్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసు కున్నాయి. భారత్, పాక్ కెప్టెన్లు టాస్ సమయంలో షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు. సూర్యకుమార్ యాదవ్, సల్మాన్ ఆఘాలు.. క రచాలనం చేయకుండానే టాస్‌లో పాల్గొని వెళ్లిపోయారు.




ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత టీమిండియా క్రికెటర్లు సైలెంట్‌గా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయారు. టార్గెట్ 128 చేసే క్రమంలో భారీ సిక్సర్‌తో సూర్య ఇన్నింగ్స్ ముగించేశాడు. మ్యాచ్ గెలిచిన తర్వాత సాధారణంగా ప్రత్యర్థి జట్ల ప్లేయర్లకు షేక్‌హ్యాండ్ ఇస్తారు. కానీ సూర్య, దూబేలు.. పాక్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకుండానే వెళ్లిపోయారు. గెలిచిన, ఓడిన జట్ల ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు.భారత క్రికెటర్లు ప్రవర్తించిన తీరు పట్ల పాకిస్థాన్ టీమ్ మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని ఆయన అన్నారు. నిరసనలో భాగంగా తమ కెప్టెన్ను పోస్టు మ్యాచ్ సెర్మనీకి పంపలేదని ఆయన స్టేట్మెంట్‌లో తెలిపారు.పాకిస్థాన్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం పట్ల మ్యాచ్ తర్వాత సూర్యకుమార్ స్పందించారు. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# కోడిగుడ్డు ఇలా తింటే విషంతో సమానం!



ప్రతిరోజు గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి ప్రభుత్వాలు. కోడిగుడ్డులో మన శరీరానికి కావలసిన ప్రోటీన్, విటమిన్, ఖనిజాలు ఎన్నో ఉంటాయని, కోడిగుడ్డులో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని చెబుతారు. కోడిగుడ్డులో విటమిన్ డి, విటమిన్ ఏ, విటమిన్ బి12, ప్రోటీన్లు, కొవ్వులు, ఖనిజాలు, కోలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయని చెప్తారు. కోడి గుడ్లతో ఆరోగ్యం తక్కువ కేలరీలతో గుడ్డు మనకు ఎక్కువ శక్తిని అందిస్తుందని చెబుతారు.ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, కంటికి మేలు చేకూరుతుందని చెబుతారు. కండరాలు, నరాల ఆరోగ్యానికి కూడా కోడిగుడ్లు మంచి చేస్తాయని చెబుతారు. అటువంటి కోడిగుడ్డును కొందరు ఉడికించుకుని తింటే, కొందరు ఆమ్లెట్ గా వేసుకుని, స్క్రాంబుల్డ్ గా చేసుకుని తింటారు. గుడ్డు ఇలా తీసుకుంటే ఆరోగ్య నష్టాలు కొంతమంది ఉడికించని గుడ్లను తినడం ఆరోగ్యమని భావించి పచ్చి గుడ్లను ఇష్టారాజ్యంగా తింటూ ఉంటారు. ముఖ్యంగా ఫిట్నెస్ పట్ల శ్రద్ధ ఉన్నవారు పచ్చి గుడ్డుతో బలం వస్తుందని నమ్మి దానిని తీసుకుంటారు. అయితే ఇది మంచిది కాదని, దీనివల్ల నష్టాలు వస్తాయని, ఒక్కోసారి దీనివల్ల శరీరం విషపూరితమవుతుందని చెబుతున్నారు.

గుడ్లలో ఈ బ్యాక్టీరియాతో ఫుడ్ పాయిజన్ ఛాన్స్ పచ్చి గుడ్లలో సాల్మొనెల్లా అనే ఒక బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బ్యాక్టీరియా మన శరీరానికి హాని చేస్తుంది. శరీరంలో అలర్జీలకు కారణమవుతుంది. ఒక్కోసారి పచ్చి గుడ్లు ఫుడ్ పాయిజన్ అవ్వడానికి కూడా కారణమవుతాయి. గుడ్లలో ఉన్న బ్యాక్టీరియా జీర్ణవ్యవస్థను బలహీనపరిచి ఆరోగ్య నష్టం చేస్తుంది. కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారు పచ్చి గుడ్లను తింటే అనవసరమైన ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే ఈ రోగాలు పక్కా.. రాసుకోండి! గుడ్డు ఇలా తింటే మంచిది కాదు పచ్చి గుడ్లు తింటే శరీరానికి కావలసినంత ప్రోటీన్ లభించదు. ఈ గుడ్లను ఉడకబెట్టి లేదా వండి తినడం వల్ల శరీరానికి నష్టం జరగదు. ఉడక పెట్టకుండా పచ్చి గుడ్డు సొన తీసుకుంటే మాత్రం అపారమైన నష్టం జరిగే ప్రమాదం ఉంది. కనుక గుడ్లను పచ్చిగా తినడం మంచిది కాదనే విషయాన్ని గుర్తుంచుకొని బాగా ఉడికించుకుని, వండుకుని తింటే మంచిది.

# విటమిన్? బి12 లోపం లక్షణాలు– జాగ్రత్తలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్..!!

మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పర్చటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. బీ12 లోపం సరి చేసుకొనే విషయం లో నిర్లక్ష్యం చేస్తే ప్రాణం మీదకు తెచ్చుకోవటమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విటమిన్ బీ12 శరీరంలో జీవక్రియల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. మాంసాహారాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు





మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. బీ12 లోపం ఉంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. మరిన్ని కనుగొనండి వార్తల వెబ్‌సైట్ తెలుగు సినిమా డివీడీలు తెలుగు పుస్తకాలు తెలుగు వంటల దుకాణం ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఈ చిన్న చిట్కాలతో టేస్టీ, స్మూత్ చపాతీలు: చల్లారినా గట్టిపడవ్




చపాతీలు ఎవరికి ఇష్టం ఉండవు. అన్నానికి ప్రత్యామ్నాయంగా చాలామంది చపాతీలతో భోజనం లాగించేస్తుంటారు. చపాతీలు వేడివేడిగా ఉన్నంత వరకే అవి మృదువుగా ఉంటాయి. కొంచెం చల్లారినా గానీ అవి కొంత గట్టిపడుతుంటాయి. చల్లారిన తర్వాత వాటి రుచి మారిపోతుంటుంది. మరికొందరు చేసే చపాతీలు మాత్రం చల్లారిన తర్వాత కూడా మెత్తగానే ఉంటాయి. కొన్ని చిట్కాలను పాటిస్తే చపాతీలు మృదువుగా ఉంటాయి. మెత్తని చపాతీలు కావాలంటే పిండిని సరిగ్గా కలపడం చాలా ముఖ్యం. గోరువెచ్చని నీరు లేదా పాలను ఉపయోగించి పిండిని బాగా కలిపి, మృదువుగా అయ్యేలా నలిపి, కొద్దిసేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత వాటిని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయాలి. అవసరమైతే తడి టవల్‌తో కప్పవచ్చు. చపాతీ మెత్తదనం అనేది మనం కలిపిన పిండిని బట్టి ఉంటుంది. తేమను నిలుపుకోవడం, సరైన పద్ధతిలో పిండిని కలపడంపై ఆధారపడి ఉంటుంది. పిండిని కలపడం, దాన్ని నిల్వ చేయడం వంటి పద్ధతులను పాటించడం ద్వారా చపాతీలు మృదువుగా వస్తాయి. పిండిలో కొద్దిగా గోరువెచ్చని పాలు కలపడం లేదా దాన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయడం వంటి కొన్ని పద్ధతులను అనుసరించడం వల్ల చపాతీలు ఎక్కువ కాలం మృదువుగా ఉంటాయి. ప్రతీసారి మీరు మెత్తని చపాతీలనే ఆస్వాదించవచ్చు. పిండిని కలిపి అప్పటికప్పుడు చపాతీలను వేస్తే.. అవి గట్టిగానే తయారవుతాయి. కలిపిన పిండిని కొంత సమయం పాటు పక్కన పెట్టడం ఉత్తమం. దీనివల్ల అందులో ఉండే గ్లూటెన్ వదులు అవుతుంది. చపాతీలు మరింత సాగే గుణాన్ని పొందుతాయి. అటు ఒత్తడానికి కూడా సులభంగా మారుతాయి.

# ఫోన్ చూస్తూ ఆ పని చేస్తున్నారా..? మీ కొంప కొల్లేరే



ఆరోగ్యవంతమైన జీవనం కోసం చాలా మంది వ్యాయామాలను ఆశ్రయిస్తారు. వీటిలో వాకింగ్ అన్నింటికంటే సులభమైన , ప్రభావవంతమైన వ్యాయామం. క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల కండరాలు బలోపేతం అవ్వడమే కాకుండా, శరీరంలోని కేలరీలు మరియు కొలెస్ట్రాల్ కరిగి బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. అయితే, చాలామంది వాకింగ్ చేసే సమయంలో కొన్ని సాధారణ పొరపాట్లు చేస్తుంటారు. ఈ పొరపాట్లు వాకింగ్ వల్ల వచ్చే పూర్తి ప్రయోజనాలను తగ్గిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాకింగ్ సమయంలో చేయకూడని పొరపాట్లు: వేగంలో హెచ్చుతగ్గులు: తక్కువ వేగంతో నడవడం వల్ల కేలరీలు బర్న్ కావు. అదే ఒక్కసారిగా వేగం పెంచినా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే, మొదటి ఐదు నిమిషాలు నెమ్మదిగా నడిచి, ఆ తర్వాత క్రమంగా వేగాన్ని పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. వారానికి ఒకసారి 5 నిమిషాలు వేగాన్ని పెంచుకుంటూ ఉండటం ఉత్తమం. ' ఫోన్ చూస్తూ నడవడం: వాకింగ్ చేసేటప్పుడు ఫోన్ చూడటం, మెసేజ్‌లు టైప్ చేయడం చాలా మందికి అలవాటు. దీనివల్ల దృష్టి వాకింగ్‌పై ఉండదు, అంతేకాకుండా వెన్ను, మెడ నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. ఫోన్ పక్కన పెట్టి నడకపైనే దృష్టి పెట్టడం మంచిది. ఖాళీ కడుపు లేదా అతిగా తిన్న తర్వాత నడవడం: ఖాళీ కడుపుతో నడవడం వల్ల శక్తి తగ్గి త్వరగా అలసిపోతారు. అదే అతిగా తిన్న తర్వాత నడవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. వాకింగ్‌కి ముందు ఏదైనా తేలికపాటి ఆహారం తీసుకోవడం శ్రేయస్కరం. . సంచలనంగా బి-ఫార్మసీ విద్యార్థిని మర్డర్ వాకింగ్ వల్ల కలిగే పూర్తి ప్రయోజనాలను పొంది, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు. యువత రోజుకు 40-60 నిమిషాలు నడిస్తే, మెదడులో ఎండార్ఫిన్ హార్మోన్ విడుదలయ్యి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. కాబట్టి, సరిగ్గా నడవండి, ఆరోగ్యంగా ఉండండి.

# పానీపూరీ తిన్న వ్యక్తికి ప్రాణాంతక వ్యాధి.. కాళ్లు, చేతులు పచ్చగా.. నెల రోజులు ఆస్పత్రి బెడ్ పైనే..!



ప్రస్తుత బిజీ బిజీ లైఫ్ లో ప్రశాంతంగా ఇంట్లో వంట చేసుకుని తినే భాగ్యం లేకపోయింది. ప్రస్తుత జీవనశైలి, ఉద్యోగాల టైమింగ్ దృష్ట్యా టైమ్ లేక చాలామంది బయటే తినేస్తున్నారు. ఈ క్రమంలో మహానగరంలోని ఫాస్ట్?ఫుడ్స్?, హోటల్స్, రెస్టారెంట్లు, చిరు బండ్ల వద్ద ఏ టైమ్ లో చూసినా రద్దీగానే ఉంటున్నాయి. అయితే ప్రస్తుతం కల్తీ ఆహారాలకు అడ్డాగా హైదరాబాద్ మారుతోంది. ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా లాభాల కోసం దందా నిర్వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ కు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి స్టోరీ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్?తో పాటుగా ప్రధాన పట్టణాల్లో ఎక్కడ చూసినా ఫుడ్ ట్రక్ లు, తోపుడు బండ్లు, హోటల్స్, రెస్టారెంట్లు ఇమ్మడిముమ్మడిగా పెరిగిపోతున్నాయి. వాటిలో తినే ఆహారం రంగురంగులతో కనిపిస్తూ నోరూరిస్తున్న కారణంగా ప్రజలు వాటిని ఇష్టంగా తింటున్నారు. అయితే ఇటీవల హైదరాబాద్ కు చెందిన ఓ 22 ఏళ్ల సాఫ్ట్ వేర్ ఉద్యోగి పానీపూరీ తిని నెల రోజులు ఆస్పత్రిపాలయ్యాడు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి డాక్టర్లు సకాలంలో చికిత్స చేసి అతడి ప్రాణాలు కాపాడారు. " ఈ ఘటనపై ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు మాట్లాడుతూ.. ఓ యువకుడు తమ దగ్గరికి వచ్చాడని.. అతడి కళ్లు, చర్మం పసుపురంగులో మారిపోయింది. కామెర్లు వచ్చాయి. కడుపులో నొప్పి, వాంతులతోపాటు నీరసంగా ఉన్నాడు. మూత్రం ముదురు రంగులో ఉండటం కారణాలు చెప్పాడు. రక్తపరీక్షలు చేస్తే హెపటైటిస్ ఎ తీవ్రంగా ఉందని, దాంతో పాటే కాలేయంలోని ఎంజైమ్ లు పెరిగాయని, యాంటీ-హెచ్ ఏవీ ఐజీఎం యాంటీబాడీలు పాజిటివ్ గా ఉన్నాయని తేలిందని తెలిపారు. నాలుగు వారాలకు అతడి లివర్ మెరుగుపడి పూర్తిగా కోలుకున్నాడని వివరించారు. బయటి ఫుడ్ ఎంత ప్రమాదకరమైనదో ఈ ఘటన వివరిస్తుందని తెలిపారు.

# పచ్చళ్ళు తెగ తింటున్నారా? అయితే ఈ రోగాలు పక్కా.. రాసుకోండి!

చాలామంది నిలువ పచ్చళ్లను ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే విపరీతంగా పచ్చళ్ళను తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు అధిక వినియోగం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. రుచికరంగా ఉన్నాయని పచ్చళ్ళు పదేపదే తినేవారు ఆరోగ్యం విషయంలో అలర్ట్ అవ్వాల్సిందేనని, తమ అలవాట్లు మార్చుకోవలసినదేనిని హెచ్చరిస్తున్నారు. పచ్చళ్ళు ఎక్కువ తింటే అనారోగ్యాలు పచ్చళ్ళు వినియోగం కారణంగా మన శరీరంలో అధికస్థాయిలో సోడియం చేరుతుంది. ఇది మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. నిలువ పచ్చడిలో ఉండే అధిక సోడియం కారణంగా హైపర్ టెన్షన్ తో పాటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక పచ్చళ్లలో కాస్త నూనెను కూడా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి, బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలతో సమస్యలు పచ్చళ్ళు ఎక్కువగా తినేవారిలో అందులో ఉప్పు ఎక్కువగా ఉండటం వలన కిడ్నీల పనితీరుపైన భారం పడుతుంది.



పచ్చళ్లలో ఉప్పు, కారం, మసాలాలు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత మైన సమస్యలు వస్తాయి. కడుపు, పేగుపూతలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాదు పచ్చళ్ళు ఎక్కువ తినేవారిలో పోషకాహార లోపం ఏర్పడుతుంది. పచ్చళ్లలో వేసే పదార్థాలు శరీరానికి ఏమాత్రం పోషకాలను ఇవ్వవు. పైపెచ్చు ఇవి ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి. నిల్వ పచ్చడికి ప్రత్యామ్నాయం ఇదే నిలవ పచ్చడిని తినడం బదులు అప్పటికప్పుడు నూరుకునే పచ్చళ్లను చేసుకుని తింటే మంచిది. వీటిలో సోడియం తక్కువ ఉంటుంది. ఇంట్లో మనం ఎప్పటికప్పుడు పచ్చడి తయారు చేసుకుని తినడం ఇష్టంగా తినే వారికి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. పచ్చళ్ళ వాడకాన్ని తగ్గించి మితంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి, ఆరోగ్యానికి హాని కలగకుండా చూసుకోవచ్చు. మన ఆహారంలో పచ్చళ్ళ కు బదులు ఇతర ఇష్టమైన ఆహార పదార్థాలు తినడం వల్ల కూడా పచ్చళ్ళ వల్ల కలిగే దుష్ప్రభావాలను అరికట్టవచ్చు.




# ఇడ్లీ తినడానికి కూడా డబ్బులుండేవి కాదు



ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరోవైపు దర్శకుడిగా, నిర్మాతగా, సింగర్ గా తన మల్టీ టాలెంట్ తో ఆడియన్స్ ను ప్రతీసారీ సర్‌ప్రైజ్ చేస్తూ ఉంటారు. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ధనుష్ ఇప్పుడు సౌత్ లోని బెస్ట్ యాక్టర్లలో ఒకరిగా పేరు తెచ్చుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. నిత్య మీనన్ తో రెండోసారి. రీసెంట్ గా కుబేర సినిమాతో సూపర్‌హిట్‌ను అందుకున్న ధనుష్ ఇప్పుడు ఇడ్లీ కడై అనే సినిమాలో నటిస్తూ దర్శకత్వం వహించారు. తెలుగులో ఈ సినిమా ఇడ్లీ కొట్టు అనే టైటిల్ తో రిలీజ్ కానుంది. నిత్య మీనన్ ఈ సినిమాలో ధనుష్ కు జోడీగా నటించారు. ఆల్రెడీ వీరిద్దరి కాంబినేషన్ లో తిరు సినిమా రాగా ఆ మూవీ మంచి సక్సెస్ ను అందుకుంది. ఇప్పుడు రెండోసారి వీరి కలయికలో మూవీ వస్తుండటంతో దీనిపై మంచి అంచనాలున్నాయి. కాలంతో పాటూ మారాల్సిందే షాలినీ పాండే, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటించిన ఇడ్లీ కడై అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుండగా రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆడియో లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు మేకర్స్. ఈ ఈవెంట్ లో ధనుష్ మాట్లాడుతూ తన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు తనకు ప్రతీ రోజూ ఇడ్లీ తినాలని ఆశగా ఉండేదని కానీ అప్పుడు తన వద్ద ఇడ్లీ కొనుక్కోవడానికి డబ్బులుండేవి కావని, ఇప్పుడు డబ్బులున్నా తన చిన్నతనంలో తినేటప్పుడు ఉన్నంత ఆనందం, టేస్ట్ లేవని, ఏదైనా కాలంతో పాటూ మనం కూడా మారాల్సిందేనని చెప్పుకొచ్చారు ధనుష్. ఫేక్‌కు, రియాలిటీకి చాలా తేడా ఉంటుంది అదే ఈవెంట్ లో ట్రోలింగ్ గురించి కూడా ధనుష్ మాట్లాడారు. అసలు హేటర్స్ కాన్సెప్టే లేదని, అందరూ అందరి హీరోల సినిమాలు చూస్తారని, ఎవరో 30 మంది ఓ టీమ్ గా చేరి, 300 ఫేక్ ఐడీలను క్రియేట్ చేసి కావాలని కొంతమంది హీరోలపై ద్వేషాన్ని చూపిస్తున్నారని, అయితే ఆ 30 మంది కూడా సినిమా చూస్తారని, బయట కనిపించే దానికీ, రియాలిటీకి చాలా తేడా ఉంటుందని, దాన్ని అందరూ గమనించాలని ధనుష్ తెలిపారు వడ చెన్నై సీక్వెల్ ను అనౌన్స్ చేసిన ధనుష్ ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత తాను చేయనున్న సినిమాను కూడా ధనుష్ అనౌన్స్ చేశారు. త్వరలోనే తాను వెట్రిమారన్ దర్శకత్వంలో వడ చెన్నై సీక్వెల్ ను చేయబోతున్నానని చెప్పారు. ఏదేమైనా ధనుష్ సినిమా సినిమాకీ పెద్దగా గ్యాప్ తీసుకోకుండా ఒక దాని తర్వాత మరొకటి లైన్ లో పెడుతూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. మరి ఇడ్లీ కడై సినిమా ధనుష్ కు ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి.



# ఓజీ మేకర్స్ పై మెగా ఫ్యాన్స్ ఒత్తిడి.. అలా చేయాలని డిమాండ్

పవన్ కళ్యాణ్ లేటెస్ట్ సినిమా ఓజీ ఈ ఏడాది తెలుగు సినిమా ప్రపంచంలోనే అత్యంత క్రేజీ ప్రాజెక్ట్ గా నిలిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులలో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. మరోవైపు ప్రీ రిలీజ్ బిజినెస్, అడ్వాన్స్ సేల్స్ లో ఓజీ దుమ్ముదులిపేస్తుంది. దీంతో సినిమామై హైప్ అంతకంతకూ పెరుగుతోంది. అయితే ఈ సినిమా పాన్‌ఇండియా రేంజ్ లో తెరకెక్కుతోంది. అందుకే ఓజీను తెలుగు రాష్ట్రాలే కాకుండా బయట రాష్ట్రాల్లోనూ బాగా ప్రమోట్ చేయాల్సిన అవసరం మేకర్స్ కు ఉంది. పూనమ్ పవన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా, పొరుగు రాష్ట్రాలలో కూడా మంచి మార్కెట్ ను దక్కించుకునే సత్తా ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే ప్రమెషన్స్ ను వీలైనంత త్వరగా ప్రారంభించాల్సిన అవసరం ఉంది. దానివల్లే సినిమా ఎక్కువ మందికి రీచ్ అవుతుందని మేకర్స్ గమణించాల్సిన అవసరం ఉంది. రీసెంట్ గా తేజా సజ్జా నటించిన మిరాయ్ సినిమా, భారీ ప్రమోషన్ల వల్లే పెద్ద స్థాయిలో ఓపెనింగ్ సాధించిందన్న విషయం ఓజీ టీమ్ గుర్తించాల్సిందే. ఓజీ ఒక ప్రాంతీయ చిత్రం మాత్రమే కాదు. ఇది పాన్‌ఇండియా వైడ్ గా రిలీజ్ అవుతున్న సినిమా. అందుకే, దేశవ్యాప్తంగా ప్రమోషన్లపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదే. సినిమా యాక్షన్ థ్రిల్లర్ జానర్ లో రూపొందినది కాబట్టి, అన్ని భాషల ప్రేక్షకులనూ ఈ జానర్ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి నెగెటివ్ పాత్రలో నటిస్తున్నారు. నార్త్ ఇండియాలో ప్రమోషన్లలో ఆయనన భాగం చేయాలి. అలా అయితే రీచ్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే పవన్ కళ్యాణ్.. ఈ సినిమా రిలీజ్ కు మూడు రోజులు ప్రమోషన్లకు టైమ్ ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే, ప్రస్తుత హైప్ ను దృష్టిలో ఉంచుకుని ఆయనను నార్త్ ఇండియా ప్రమోషన్లకు కూడా ఆయనను తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి. అటు మెగా ఫ్యాన్స్ కూడా ప్రమోషన్స్ వీలైనంత త్వరగా ప్రారంభించాలని మెగా అభిమానులు ఇప్పటికే సోషల్ మీడియాలో నిర్మాతలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. సినిమా రిలీజ్ కు 10 రోజులే ఉండడంతో పూర్తి స్థాయిలో ప్రమోషన్లను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ కి సుజీత్ దర్శకత్వం వహించారు. డీవీవీ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య నిర్మించారు. యంగ్ బ్యూటీ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. థమన్ స్వరాలు అందిస్తున్నారు. సినిమా విడుదలకు 10 రోజులే ఉండటంతో, ప్రమోషన్లలో వేగం పెంచాల్సిన సమయం ఆసన్నమైంది.




# రాజాసాబ్ అందుకేనా అంత వరకూ! ‘



‘రాజాసాబ్‘ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయట పడుతుందా? రిలీజ్ విషయంలో ఇంతకాలం జరిగిందంతా ఓ దోబూచులాటేనా? అంటే అవుననే అనాలేమో. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా ‘ది రాజాసాబ్‘ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. రిలీజ్ విషయంలో గత ఏడాది జరిగిన ప్రచారం పక్కన బెడితే? 2025 లో ఏ రేంజ్ లో ప్రచారం జరిగిందో తెలిసిందే. జనవరి నుంచి సినిమా రిలీజ్ అవుతుంది? అనే ప్రచారం మొదలైంది. సంక్రాంతి సీజన్ పోయిన తర్వాత మార్చి రిలీజ్ అన్నారు. అక్కడ నుంచి ఏప్రిల్ , మే నెలలు కూడా తెరపైకి వచ్చాయి. ఖండించకపోవడం ఓ రకమైన గేమ్: ఇదంతా చూసి చిత్రీకరణ పూర్తయినా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగానే రిలీజ్ వాయిదా పడుతుందన్నది జనాల్లోకి వెళ్లిపోయింది. అందుకు తగ్గట్టు యూనిట్ కూడా అంతే తెలివిగా వ్యవహరించింది. సినిమాపై బజ్ ఎక్కడా తగ్గకుండా జరిగిన ప్రచారాన్ని అలాగే వదిలేసారు. ఏనాడు రిలీజ్ ప్రచారాన్ని ఖండించలేదు. సినిమా గురించి రాస్తే ఆదో ప్రచారంగా భావించారు. జనాల్లో నలుగుతోన్న ప్రచారాన్ని ఖండించి ఆపేయడం ఎందుకు అనుకున్నారో? ఏమో గానీ రిలీజ్ ప్రచారాన్ని ఏనాడు ఖండించలేదు. ఆ తర్వాత ఆగస్టు..దసరా అంటూ తెరపైకి రాగా? ఈసారి మాత్రం డిసెంబర్ లో రిలీజ్ పక్కా అని అధికా రికంగా ప్రకటనిచ్చారు. కానీ కొన్ని రోజులకే డిసెంబర్ లో కష్టమంటూ తేల్చేసారు. కొత్తగా జనవరి రిలీజ్ అంటూ మరో ప్రచారం జరుగుతోంది. దీంతో మరోసారి షూటింగ్ డిలే కారణమే తెరపైకి వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ఈనెల 18 నుంచి కేరళలో మొదలవుతుంది. అక్కడ ప్రభాస్ పై ఓ పాట చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ పూర్తవుతుందనుకుంటున్నారా? అబ్బే అదేం కాదు. అనంతరం గ్రీస్ లో మరో షెడ్యూల్ నిర్వహిస్తారు. ఈ రెండు సన్నివేశాల్ని బట్టి అర్దమైంది ఏంటంటే? సినిమా షూటింగ్ చాలా నెమ్మదిగానే జరుగుతోందని క్లారిటీ వస్తోంది. అయితే మధ్యలో కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్ కొన్ని రోజుల పాటు షూటింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కొంత జాప్యం జరిగింది. ఆ కారణంగానే జనవరి కి రిలీజ్ వాయిదా పడిందన్న మాట అంతే బలంగా వినిపిస్తోంది.

# హిందీలో మిరాయ్ సంచలనం.. అగ్ర హీరోల క్లబ్ లో తేజ సజ్జా!



తెలుగు సినీ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ సాధించడం అంత సులభం కాదు. ఇప్పటివరకు ఆ లెవెల్‌లో నిలబడ్డ వారు చాలా తక్కువ మంది మాత్రమే. ప్రభాస్, అల్లూ అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్ లాంటి టాప్ స్టార్స్ మాత్రమే హిందీ బెల్ట్‌లో పెద్ద రేంజ్ వసూళ్లు సాధించారు. అయితే ఇప్పుడు వారి జాబితాలోకి యంగ్ హీరో తేజ సజ్జా పేరు కూడా చేరడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా రిలీజ్ అయిన మిరాయ్ సినిమా మూడు రోజుల్లోనే హిందీ వెర్షన్ ద్వారా 10 కోట్ల మార్క్ దాటేసింది. ఇది తేజ సజ్జా కెరీర్‌లోనే కాకుండా టాలీవుడ్‌లోనూ ఒక అరుదైన రికార్డ్. ఇప్పటివరకు ఈ ఫీట్ సాధించిన తెలుగు హీరోలలో కేవలం నలుగురే ఉన్నారు. అలాంటి లెజెండరీ కాంపిటీషన్‌లో తేజ సజ్జా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అతనికి పెరుగుతున్న స్టార్‌డమ్‌కు నిదర్శనం. మిరాయ్ సినిమా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా ప్రభావం చూపిస్తోంది. అడ్వెంచర్, మైథాలజీ, సూపర్ హీరో అంశాలు కలగలిపిన ఈ కథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా నార్త్ బెల్ట్‌లో సాధించిన ఈ వసూళ్లు, తేజ సజ్జా మార్కెట్‌ని కొత్తగా డిఫైన్ చేస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలను అందుకోవడం చాలా అరుదు. కానీ తేజ సజ్జా ఆ అరుదైన గౌరవాన్ని సంపాదించుకుంటూ, ఇండస్ట్రీలో తదుపరి పెద్ద పేరు అవుతున్నాడని స్పష్టమవుతోంది. ఇక ఈ విజయానికి మరో ముఖ్య కారణం దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని. అతను రూపొందించిన విజువల్స్, కథనం, యాక్షన్ సన్నివేశాలు సినిమాలోని సూపర్ హీరో కాన్సెప్ట్‌కి మరింత బలం చేకూర్చాయి. మంచు మనోజ్ పోషించిన విలన్ రోల్, శ్రీయ సరన్ తల్లిగా చేసిన ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ కూడా సినిమాకి మరింత బూస్ట్ ఇచ్చాయి. టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న నాణ్యత హిందీ ఆడియన్స్‌ని కూడా ఆకట్టుకుంది. సినిమా మూడో రోజు ముగిసే సరికి వరల్డ్‌వైడ్ గ్రాస్ 81 కోట్లను దాటేసింది. అందులో హిందీ బెల్ట్ నుంచి 10 కోట్ల పైగా రావడం, చెబుతున్నారు. చిన్న వయసులోనే ఈ రేంజ్‌లో విజయం సాధించడం తేజ సజ్జా కెరీర్‌కి మిరాయ్ గేమ్ ఛేంజర్ హిట్స్‌తో అతను ఇప్పుడు నెక్స్ట్ బిగ్ హీరోగా ఎదుగుతున్నాడని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఇలాగే కంటెంట్ ఆధారంగా సక్సెస్‌లు సాధిస్తే, త్వంలోనే టాప్ స్టార్స్ సరసన నిలుస్తాడనే నమ్మకం అభిమానుల్లో పెరుగుతోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**